విశాఖపట్టణం
శనివారం 23 మే 2026
For a pure tomorrow..
జయ జయహే
jayajayahey.in   సంపుటి: 9   సంచిక: 119   వెల: రూ.5/-   పేజీలు: 8
Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool


# అమ్మాయి కోసం గ్యాంగ్ వార్

**బెజవాడ వీధుల్లో థార్ కార్లతో రచ్చరచ్చ**

**రంగంలోకి దిగి కేసులు నమోదు చేసిన పోలీసులు**

(విజయవాడ - జయజయహే)

విజయవాడ నగరంలో గురువారం రాత్రి సినిమా యాక్షన్ సీన్లను తలపించేలా ఇద్దరు యువకులు సృష్టించిన బీభత్సం స్థానికులను తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. ఓ యువతి విషయంలో తలెత్తిన వివాదం కాస్తా, నడిరోడ్డుపై థార్ జీపులతో బాహాబాహీకి దిగేలా చేసింది. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పటమట హైటెన్షన్ 100 అడుగుల రోడ్డులో ఈ హైడ్రామా చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... లింగమనేని రోహిత్, బొల్లా ఓం అనే ఇద్దరు యువకులు ఒకే యువతి విషయంలో తీవ్ర ఘర్షణకు దిగారు. వీరి గొడవ కేవలం మాటలతో ముగిసిపోలేదు. ఇద్దరూ తమ థార్ జీపులతో ఒకరినొకరు ఢీకొట్టుకుంటూ రోడ్డుపై అరాచకం సృష్టించారు. దాదాపు అరగంట పాటు సాగిన ఈ వీధిపోరాటంలో జనం ..మిగతా 2లో



## ఎండ తీవ్రంగా ఉంటే

# సెలవు ప్రకటించండి

**పరిస్థితులను అనుసరించి నిర్ణయం తీసుకోండి**

**ప్రజారోగ్యం, భద్రత ముఖ్యం ప్రభుత్వానికి ముఖ్యం**

**వాడగాల్పుల ఉపశమన చర్యలపై అవగాహన కల్పించండి**

**అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**

(అమరావతి - జయజయహే)

రాష్ట్రంలో ఎండల తీవ్రత దృష్ట్యా అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ప్రజలను రక్షించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్న ప్రాంతాలను గుర్తించి, ఆయా ప్రాంతాల్లోని ప్రజలకు నిరంతరం హెచ్చరికలు పంపాలని సూచించారు. ఎండల తీవ్రత మరీ ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పరిస్థితులను బట్టి స్థానికంగా సెలవులు ప్రకటించాలని దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో తీవ్రస్థాయిలో నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు, వడ గాల్పుల నేపథ్యంలో ప్రజారోగ్యం, వారి భద్రతపై ముఖ్యమంత్రి ..మిగతా 2లో

## ఐఎఎస్‌ల పిల్లలకు

# రిజర్వేషన్లు ఎందుకు?

**ఒక తరానికి ఆర్థిక సాధికారత వచ్చింది కదా**

**రెండో తరానికి కూడా రిజర్వేషన్లు సరికాదు**

**ఇలాగైతే ఈ వ్యవస్థ నుంచి ఎప్పటికీ బయటపడలేం**

**గౌరవప్రదమైన ఆదాయం ఉంటే స్వచ్ఛందంగా ముందుకు రావాలి**

**క్రీమీలేయర్ మినహాయింపుల పిటీషన్ పై సుప్రీం కీలక వ్యాఖ్యలు**



(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

రిజర్వేషన్ల ప్రయోజనాలు పొంది విద్యాపరంగా, ఆర్థికంగా ఉన్నత స్థాయికి చేరిన కుటుంబాలకు ఇంకా కోటా ప్రయోజనాలు ఎందుకని సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు చేసింది. వెనుకబడిన తరగతుల్లోని క్రీమీ లేయర్ మినహాయింపులపై దాఖలైన ఓ పిటిషన్‌ను విచారిస్తూ జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. రిజర్వేషన్ల వ్యవస్థ నుంచి సమాజం ఎప్పుడు బయట పడుతుందనే అంశంపై సుప్రీంకోర్టు కీలక అభిప్రాయాలను వ్యక్తం చేసింది. విద్యాపరమైన, ఆర్థికపరమైన సాధికారత వచ్చినప్పుడు, సమాజంలో సామాజిక హోదా దానంతట అదే మారుతుందని ధర్మాసనం పేర్కొంది. ఒకవేళ తల్లిదండ్రులు ఇద్దరూ ఐఏఎస్ అధికారులు అయితే, వారి పిల్లలకు ఇంకా రిజర్వేషన్లు ఎందుకు ఒక తరం రిజర్వేషన్ల ఫలాలు పొంది ఉన్నత స్థాయికి చేరాక, మళ్లీ వారి పిల్లలు కూడా కోటా కోరితే ఈ వ్యవస్థ నుంచి మనం ఎప్పటికీ బయటపడలేం అని జస్టిస్ నాగరత్న వ్యాఖ్యానించారు. రిజర్వేషన్ల ద్వారా ఆర్థికంగా, విద్యాపరంగా అభివృద్ధి చెందిన కుటుంబాల్లో సామాజిక స్థిరత్వం వస్తుందని కోర్టు అభిప్రాయపడింది. తల్లిదండ్రులు మంచి ఉద్యోగాల్లో ఉంటూ, గౌరవప్రదమైన ఆదాయం సంపాదిస్తున్నప్పుడు వారి పిల్లలు రిజర్వేషన్ల పరిధి నుంచి స్వచ్ఛందంగా ..మిగతా 2లో

# 2.5 కోట్ల సీడ్ బాల్స్ పంపిణీ

**ప్రజా ఉద్యమంగా విత్తన బంతుల తయారీ**

**వర్షాకాల సీజన్ ను పూర్తిగా వినియోగించుకోవాలి**

**డ్రోన్, సాంకేతిక పరిజ్ఞానంను వాడుకోవాలి**

**డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపు**

**అటవీ శాఖ అధికారులతో కీలక సమీక్ష**

(అమరావతి - జయజయహే)

అటవీ శాఖపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జూన్ నెలలో నిర్వహించనున్న విత్తన బంతుల (సీడ్ బాల్స్) తయారీ కార్యక్రమంపై అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అటవీ శాఖ ఆధ్వర్యంలో 2.5 కోట్ల విత్తన బంతులను పంపిణీ చేయాలని అధికారులను పవన్ ఆదేశించారు. వీటి తయారీ కార్యక్రమాన్ని ప్రజా ఉద్యమంగా మార్చాలని అన్నారు. అందుకు అన్ని వర్గాల ప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని సూచించారు. ఈ ఏడాది వర్షాకాల సీజన్‌ను పూర్తిగా వినియోగించుకోవాలని అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. జులై, ఆగస్టు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా విత్తన బంతులను విస్తారంగా చల్లడానికి అటవీ శాఖ ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. ఇందుకోసం మూడు రకాల ప్రత్యేక పద్ధతులను ఉపయోగించాలని సూచించారు. నేరుగా చల్లడం, అత్యాధునిక డ్రోన్ సాంకేతికతను ..మిగతా 2లో






# జులై 8 నుంచి భోగాపురం నుంచే

**ప్రయాణీకులకు స్కూట్ ఎయిర్ లైన్స్ విజ్ఞప్తి**

**ప్రయణానికి రెండు గంటల ముందే రావాలని పిలుపు**

**వీటీజెడ్ గానే ఎయిర్ పోర్టు కోడ్**

(విశాఖపట్నం - జయజయహే)

జులై 8వ తేదీ నుంచి భోగాపురంలోని అల్లూరి సీతారామరాజు విమానాశ్రయం అందుబాటులోకి రానుంది. జులై 5వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ భోగాపురం విమానాశ్రయాన్ని ప్రారంభించే అవకాశం ఉంది. జులై 8వ తేదీ నుంచి తమ విమానాలన్నీ భోగాపురం నుంచే నడుస్తాయని పలు విమానయాన సంస్థలు ఇప్పటికే ప్రకటించాయి. జులై 8వ తేదీ నుంచి అల్లూరి సీతారామరాజు విమానాశ్రయానికి రావాలని ఇప్పటికే తమ ప్రయాణికులకు సర్క్యులర్లు ..మిగతా 2లో



# రాజ్యసభ ఎన్నికలకు నగారా

**10 రాష్ట్రాల పరిధిలో 24 స్థానాలు ఖాళీలు**

**జూన్ 18న ఎలక్షన్ నిర్వహణకు ఈసీ నిర్ణయం**

**రాష్ట్రంలో నాలుగు స్థానాలకు నోటిఫికేషన్**

**కూటమి పక్షాలకు ఏకగ్రీవం ఖాయం**

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

దేశవ్యాప్తంగా ఖాళీ అవుతున్న ఎగువ సభ(రాజ్యసభ) స్థానాల భర్తీకి కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. 10 రాష్ట్రాల పరిధిలోని మొత్తం 24 రాజ్యసభ స్థానాలకు జూన్ 18వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించింది. పలువురు రాజ్యసభ సభ్యుల పదవీకాలం జూన్ 21 నుండి జూలై 19 మధ్య వేర్వేరు తేదీల్లో ముగియనుండటంతో.... ఈ ఖాళీలను భర్తీ చేసేందుకు ఈసీ ఈ మేరకు కసరత్తు పూర్తి చేసి షెడ్యూల్‌ను ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ సహా పలు కీలక రాష్ట్రాల్లో ఈ ఎన్నికలు జరగనుండటంతో రాజకీయ వర్గాల్లో ..మిగతా 2లో

## ఇన్వెస్టర్లకు

# వాట్సాప్ కాల్ దూరం

**స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ చూపించాం**

**రాయలసీమను రత్నాల సీమగా మారుస్తాం**

**జగన్ ది గొడ్డలి బ్రాండ్.. మాది ఎంప్లాయిమెంట్**

**జమ్మలమడుగు సోలార్ పరిశ్రమ ప్రారంభోత్సవంలో లోకేశ్**

(కడప - జయజయహే)

డబుల్ ఇంజిన్ సర్కారు పవర్ ఎలా ఉంటుందో జమ్మలమడుగుకు వచ్చిన సోలార్ పరిశ్రమే నిదర్శనమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. మిగిలిన నియోజకవర్గాలు మాకో పరిశ్రమ కావాలని అడుగుతుంటే జమ్మలమడుగును వెతుక్కుంటూ కంపెనీలు వస్తున్నాయని గుర్తు చేశారు. కడప జిల్లా కొండాపురం మండలం టి.కోడూరులో నిర్మించిన 600 మెగావాట్ల సోలార్ ప్లాంట్లను మంత్రులు గొట్టిపాటి రవి, సవిత, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు. రూ.2,400 కోట్ల వ్యయంతో ప్లాంట్లు నిర్మించిన సుఖ్ బీర్ ఆగ్రో ఎనర్జీ లిమిటెడ్ సంస్థను అభినందించారు. పరిశ్రమకు భూములిచ్చిన రైతుల త్యాగాలను మరిచిపోమని స్పష్టం చేశారు. యువతకు ఉద్యోగాల కల్పనే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ తీరుపై లోకేశ్ సెటైర్లు వేశారు. రాయలసీమను ..మిగతా 2లో



## దళిత మైనర్ బాలికపై

# వేధింపులు దారుణం

**పాయకరావుపేటలో 11 ఏళ్లకు లైంగిక చిత్రహింసలు**

**హోం మంత్రి అనిత పనితీరుకు నిదర్శనం**

**బాధిత బాలికను పరామర్శించేందుకు తీరిక లేదా?**

**వైసీపీ ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తీవ్ర ఆగ్రహం**

(విశాఖపట్నం - జయజయహే)

హోం మంత్రి వంగలపూడి అనిత సొంత నియోజకవర్గమైన పాయకరావుపేటలో 11 ఏళ్ల దళిత మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటన రాష్ట్రవ్యాప్తంగా కలకలం రేపుతోందని వైయస్ఆర్‌సీపీ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ..మిగతా 2లో



For a pure tomorrow..
జయహో

# ఐఏఎస్‌ల పిల్లలకు రిజర్వేషన్లు ఎందుకు?

మొదటి పేజీ తరువాయి...

బయటకు రావాలని సూచించింది. సామాజికంగా వెనుకబడిన వారందరికీ న్యాయం జరగాలంటే, ఇప్పటికే లబ్ధి పొందిన ఉన్నత వర్గాలను పక్కన పెట్టాల్సిన అవసరం ఉందని కోర్టు గుర్తు చేసింది.

**క్రీమీ లేయర్ మినహాయింపుల వివాదం**

కర్ణాటకలో అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి సంబంధించి, క్రీమీ లేయర్ కింద తనను మినహాయించడాన్ని సవాలు చేస్తూ ఓ అభ్యర్థి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ సందర్భంగా ఈ చర్చ జరిగింది. తల్లిదండ్రులు ప్రభుత్వ ఉద్యోగాల్లో ఉన్నారనే కారణంతో రిజర్వేషన్ నిరాకరించడంపై పిటిషనర్ అభ్యంతరం వ్యక్తం చేశారు. అయితే, క్రీమీ లేయర్‌ను మినహాయించడం రాజ్యాంగపరమైన నిబంధన అని, దీని ద్వారానే నిజమైన వెనుకబడిన వర్గాలకు ఫలాలు అందుతాయని ధర్మాసనం స్పష్టం చేసింది. విచారణలో భాగంగా ఆర్థికంగా వెనుకబడిన వర్గాల రిజర్వేషన్ల గురించి కూడా కోర్టు ప్రస్తావించింది. ఈడబ్ల్యూఎస్ కోటా అనేది కేవలం ఆర్థిక వెనుకబాటుతనం ఆధారంగా ఇచ్చేదని, అందులో సామాజిక వెనుకబాటుతనం అనే కోణం ఉండదని జస్టిస్ నాగరత్న వివరించారు. ఓబీసీ రిజర్వేషన్లలో సామాజిక, విద్యాపరమైన వెనుకబాటుతనం ప్రాధాన్యమని, అయితే ఒకసారి ఆ స్థాయిని దాటిన తర్వాత మళ్లీ కోటా కోరడం సమంజసం కాదని పేర్కొంది. రిజర్వేషన్ల ఫలాలు ఒకే వర్గానికి లేదా ఒకే కుటుంబంలోని తరతరాలకు పరిమితం కాకూడదని కోర్టు అభిప్రాయపడింది. సమాజంలో సమతుల్యత దెబ్బతినకుండా ఉండాలంటే రిజర్వేషన్ల అర్హతలపై నిరంతర సమీక్ష జరగాలని సూచించింది. ఈ మొత్తం వ్యవహారంపై లోతైన విచారణ జరపాల్సిన అవసరం ఉందని భావించిన సుప్రీంకోర్టు, కేంద్ర ప్రభుత్వం, సంబంధిత పక్షాలకు నోటీసులు జారీ చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

## 2.5 కోట్ల సీడ్ బాల్స్ పంపిణీ

మొదటి పేజీ తరువాయి...

వినియోగించడం, చేతులతో నాటడం చేయాలని ఆయన పేర్కొన్నారు. అడవుల్లో జీవ వైవిధ్యాన్ని పెంపొందించడం, స్వచ్ఛమైన, పచ్చని ఆంధ్రప్రదేశ్‌ను నిర్మించడం ఈ హరిత ఉద్యమ ప్రధాన లక్ష్యమని పవన్ చెప్పుకొచ్చారు. మనం చల్లే ప్రతి విత్తన బంతి.. మన భవిష్యత్తుకు ఇచ్చే ఒక నమ్మకమైన హామీగా మారాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. రాబోయే తరాల కోసం ఆంధ్రప్రదేశ్‌ను మరింత పచ్చగా, ఆరోగ్యకరంగా, సుస్థిరంగా మార్చేందుకు మనమంతా చేతులు కలపాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు.




## ఏజెంట్ల సంక్షేమము అభివృద్ధి చేయంగా యూనియన్ కృషి

**చోడవరం మే 22 జయ జయహే**

ఎల్ఐసి ఏజెంట్స్ ఆర్గనైజేషన్ ఆఫ్ ఇండియా (ఏ ఓ ఐ) చోడవరం బ్రాంచ్ 7వ సర్వసభ్య సమావేశం శుక్రవారం చోడవరం లోని గంగా ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ మహాసభను విశాఖ డివిజన్ అధ్యక్షులు మర్రి నాగరాజు, ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ఠాగూర్ లు ప్రారంభించి మాట్లాడారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ పునాదిగా ఉన్న ఏజెంట్లు సంక్షేమం, అభివృద్ధి కోసం యూనియన్ ఈ కాలంలో ఎన్లీని కృషి చేసిందని, ప్రభుత్వం తరఫునుంచి ఎటువంటి ఆదరణ లేకపోయినా యూనియన్ ద్వారానే బెన్వాలెంట్ నిధి ఏర్పాటు చేసుకొని ఇటీవల కాలంలో మృతి చెందిన ఆరుగురికి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిందని అన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా జీవిత భీమా సంస్థలో ప్రజలు ఆదరణ పొందటంతో పాటు ప్రభుత్వ విధానాల ద్వారా కలుగుతున్న ఆటంకాలు ఎదుర్కొని కృషి చేస్తుందని అన్నారు. ఈ మూడేళ్ల కాలంలో యూనియన్ చేసిన కార్యకలాపాలని సమీక్షించుకోవడంతో పాటు జమ ఖర్చులు తెలిసేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు వివి శ్రీనివాసరావు మాట్లాడుతూ నేడు దేశంలో నెలకొన్న ఆర్థిక సంక్షోభ నేపథ్యంలో ప్రజలు తమ కుటుంబాల కోసం పొదుపు చేయాలనే ఆకాంక్షను పెంపొందించుకోవటం అతి కష్టంతో కూడుకున్నదని అలాంటి బాధ్యత నిర్వహిస్తున్న ఎల్ ఐ సి ఏజెంట్లు కృషి ఎంతో ఉన్నత మైనదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యకులు ఎన్ మోహనరావు, ఎం శంకర్రావు, కోశాధికారి ఎస్ శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు ఎస్ వి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



## ఎల్లయ్య గ్రోయిన్ మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కొణతాల

**అనకాపల్లి మే 23 జయ జయహే.**

మండలంలో తుమ్మపాల గ్రామంలో గల శారదా నది పరివాహక ప్రాంతంలో ప్రవాహానికి అడ్డుకట్టగా ఉన్న గ్రోయిన్స్ వరద నీటి ఉధృతంలో ధ్వంసం కావడంతో వాటిని గత పాలకులు పట్టించుకోకపోవడంతో నీరు వృధాగా కిందకు పోవడం జరుగుతున్నది దీంతో రైతులకు పంటలకు నీరు అందక ,లేక ఇబ్బందులకు గురవడం జరుగుతున్నది కూటమి ప్రభుత్వం వచ్చాక అక్కడ స్థానికులు, రైతులు స్థానిక ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణకు దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది ఆయన ప్రభుత్వంతో మాట్లాడి తుమ్మపాల ఎల్లయ్య గ్రోయింన్ కు 19 లక్షలు నిధులు మంజూరు చేయడం జరిగింది ఈ పనులను ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు దగ్గరుండి నీటి సంఘాల పర్యవేక్షణలో ఈ గ్రోయిన్లు మరమ్మత్తులు చేపట్టడం జరుగుతున్నది శుక్రవారం ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ అధికార బృందంతో అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించడం జరిగింది ఇరిగేషన్ ఏయి రూప మేడంని అక్కడ జరుగుతున్న పనులు గురించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. వీలైనంత త్వరగా నాణ్యత తో కూడిన పనులు సక్రమంగా నిర్మాణ పనులు జరగాలని ఆయన సూచించడం జరిగింది వీరి వెంట కూటమి నాయకులు, స్థానిక నాయకులు, రైతులు పాల్గొనడం జరిగింది

## ఎండ తీవ్రంగా ఉంటే సెలవు ప్రకటించండి

మొదటి పేజీ తరువాయి...

చంద్రబాబు అత్యవసర సమీక్ష నిర్వహించారు. తీవ్రస్థాయి ఎల్‌నినో కారణంగా హీట్ వేవ్ తీవ్రత కూడా గణనీయంగా పెరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజలకు ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేలా రద్దీగా ఉన్న ప్రాంతాలు, ప్రజలు ఎక్కువగా తిరిగే చోట్ల చల్లని మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలని సీఎం స్పష్టం చేశారు.

వడగాలుల నుంచి ఎలా రక్షించుకోవాలో ప్రజలకు అవగాహన కల్పించేందుకు జిల్లా కలెక్టర్లు మీడియా సమావేశాలు నిర్వహించాలని చంద్రబాబు సూచించారు. మీడియాతో పాటు సామాజిక మాధ్యమాల ద్వారా నిరంతరం సమాచారాన్ని చేరవేయాలని నిర్దేశించారు. ప్రజల ప్రాణాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని, ఎండ తీవ్రత నేపథ్యంలో బయటకు వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బయటకు రాకుండా ఉండాలని సూచించారు. ఈ అత్యవసర పరిస్థితులను ఎదుర్కోవడానికి జిల్లా కలెక్టర్లు, మండల స్థాయి అధికారులు పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రస్తుతం పట్టణ ప్రాంతాల్లో 1349 హీట్ షెల్టర్లు, చలి వేంద్రాలు ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. 446 ట్రాఫిక్ జంక్షన్లలో వాహనదారులు, పోలీసులకు నీడ కల్పించేలా ఏర్పాట్లు చేశామన్నారు. మరోవైపు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడుతున్న మూగ జీవులు, పక్షులకు కూడా నీటి తొట్టెలు, మట్టి కుండలతో నీటిని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు.

గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి కొరత రాకుండా చూడాలని సీఎం అధికారులకు దిశానిర్దేశం చేశారు. నీటి ఇబ్బందులు ఉన్న ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఎమర్జెన్సీ రెస్పాన్స్ సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. 2015లో బలమైన ఎల్ నినో కారణంగా రాష్ట్రంలో 50.1 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత రికార్డు అయ్యిందని, ఈ ఏడాదిలోనూ ఎల్ నినో ప్రభావంతో ఇప్పటి వరకూ 48 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు రాష్ట్రంలో నమోదు అయినట్టు అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు. గడిచిన మూడు రోజులుగా 45 డిగ్రీల నుంచి 48 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు పెరిగాయన్నారు. రాష్ట్రంలో పచ్చదనం పెంపుపై దృష్టి సారించాలని సీఎం చంద్రబాబు సూచించారు. భూగర్భ జలాలు పెరిగితే పచ్చదనం పెరుగుతుందని తద్వారా తీవ్ర ఉష్ణోగ్రతల ప్రభావం నుంచి కొంత మేర ఉపశమన లభిస్తుందని ముఖ్యమంత్రి అన్నారు. అన్నమయ్య జిల్లానే దీనికి ప్రత్యక్ష ఉదాహరణగా నిలుస్తోందని వెల్లడించారు. ఇతర జిల్లాలతో పోలిస్తే అన్నమయ్య జిల్లాలో తక్కువ ఉష్ణోగ్రత నమోదైందని స్పష్టం చేశారు. తీవ్రస్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యే ప్రాంతాల్లో హెచ్చరికలు, అప్రమత్తత కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు సమాచారం చేరవేయాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు.

## దళిత మైనర్ బాలికపై వేధింపులు దారుణం

మొదటి పేజీ తరువాయి...

ఆమె మండిపడ్డారు. విశాఖపట్నం నగరం మద్దిపాలెంలోని వైయస్ఆర్‌సీపీ సిటీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన వరుదు కల్యాణి, హోం మంత్రి సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి అమానుష ఘటన జరగడం దారుణమని పేర్కొన్నారు. బాధిత బాలిక కుటుంబాన్ని ఇప్పటివరకు హోం మంత్రి పరామర్శించకపోవడంపై తప్పుపట్టారు. రాష్ట్రంలో మహిళలకు, బాలికలకు రక్షణ లేకుండా పోయిందని, అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా అనే అనుమానం ప్రజల్లో కలుగుతోందని చెప్పారు . పాయకరావుపేటలో 11 ఏళ్ల దళిత మైనర్ బాలికపై జరిగిన దారుణ ఘటన రాష్ట్రాన్ని కలిచివేసింది. బాలికను దారుణంగా హింసించడంతో ఆమె గట్టిగా అరిచిందని, ఈ విషయం ఎవరితోనైనా చెబితే చంపేస్తామని బెదిరించినట్లు పోలీసుల ఫిర్యాదులోనే స్పష్టంగా ఉంది. ఇంత అమానుష ఘటన జరిగినా కూడా హోం మంత్రి ఎందుకు స్పందించడం లేదు? మహిళల భద్రత అంటే హోంమంత్రికి అంత నిర్లక్ష్యమా? మహిళలు, చిన్నారుల రక్షణను పూర్తిగా గాలికి వదిలేశారా? మ్యూజికల్ నైట్స్, వాలీబాల్, కబడ్డీ కార్యక్రమాలకు సమయం కేటాయించే హోం మంత్రి అనిత.. తన సొంత నియోజకవర్గంలో ఓ మైనర్ బాలికకు అన్యాయం జరిగితే పరామర్శించేందుకు మాత్రం సమయం దొరకలేదా? సింగపూర్ వెళ్లి ఆమె ఏమి నేర్చుకుని వచ్చారు?. పాయకరావుపేటలో దళిత మైనర్ బాలిక కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవాలి. హోం మంత్రి స్వయంగా వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పాలి. ఈ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించి, పూర్తిస్థాయి విచారణ చేపట్టాలి" అని ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి డిమాండ్ చేశారు.

**నేరాల్లో ఏపీనే నంబర్ వన్**

మహిళలపై జరుగుతున్న నేరాల్లో ఏపీ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ఫేక్ న్యూస్ ప్రచారంలో టీడీపీ, ఐటీడీపీ, ఎల్లో మీడియా ముందున్నాయి. రాష్ట్రంలో మద్యం ఏరులై పారుతోంది.. గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోంది. మద్యం, గంజాయి మత్తులో మహిళలపై దారుణాలు జరుగుతున్నా ప్రభుత్వం అరికట్టలేకపోతోంది. మహిళలకు రక్షణ కల్పించాల్సిన పరిస్థితిలో చంద్రబాబు ఎక్కువ మంది పిల్లలను కనాలని చెప్పడం బాధాకరం. తల్లిదండ్రులు పిల్లలను ఎలా రక్షించుకోవాలి? ఎలా పోషించాలి? రాష్ట్రంలో దిశ వంటి వ్యవస్థ ఉంటే ఇలాంటి ఘటనలు జరిగేవి కావు. వైయస్ జగన్ ప్రభుత్వంలో దిశా యాప్, దిశ పోలీసులు, దిశ చట్టంతో పాటు సచివాలయ వ్యవస్థ సమర్థంగా పనిచేసేది. ఇప్పుడు అవన్నీ బలహీనపడటంతో మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయి.



## కిషోర్ వికాసం వేసవి కాల సమావేశం

**మాడుగుల, మే 22 జయ జయహే**

మాడుగుల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో "కిషోర్ వికాసం వేసవి కాల సమావేశ" కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశ ముఖ్య ఉద్దేశం" 11 సంవత్సరంలో నుండి 18 సంవత్సరం" లోపు గల బాల బాలికలకు జీవన నైపుణ్య అభివృద్ధి,రుతుస్రావం పరిశుభ్రత,ఆరోగ్యం,యోగ, విద్య,భవిష్యత్ పై అవగాహన స్మార్ట్ ఫోన్స్, ఫోక్సో,గృహహింస చట్టాలపై అవగాహన డ్రగ్స్ వంటి విషయాలపై ఈనెల 1 నుండి జూన్ 10 వరకు వారంలో యిరెండు రోజులు మంగళవారం శుక్రవారం ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహిస్తామని సిడిపిఓ శ్రీదేవి తెలిపారు. ఆడ పిల్లలతో మధ్యాహ్నం 3 గంటల నుండి 5 గంటల వరకు మగ పిల్లలతో సమావేశాలు ఏర్పాటు చేసి వారికి అర్థం అయిన భాషలో అన్ని విషయాలపై అవగాహన కల్పించి 15 మంది పిల్లలకు తక్కువ లేకుండా 20 మంది పిల్లలకు మించకుండా ఒక సంఘాన్ని ఏర్పాటు చేసి పిల్లల సమస్యలు లేని గ్రామంగా చేయడం దీని ముఖ్య ఉద్దేశమన్నా రు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లాబాలల సంరక్షణ అధికారి ఎం రమేష్ హాజరై మాట్లాడుతూ కిషోరి వికాసం "సెషన్ 7 లో భాగంగా ఆర్థిక లావాదేవీలు" విషయం కోసం పిల్లలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు.బాలల అవసరాలు చదువు చదువుకు కావలసిన పుస్తకాలు,ఆరోగ్యం, ఆడుకోవడానికి కావలసిన వస్తువులు,మానసిక స్థిరత్వం వంటి విషయాలను, పిల్లలపై జరుగుతున్న వేధింపులు,పిల్లల హక్కులకు భంగం కల్పించే విధంగా ఉండటం,చదువు మధ్యలో ఆపివేయడం,ఆర్థిక పరిస్థితులు,ఫీర్ గ్రూప్స్ ప్రెషర్,స్మార్ట్ ఫోన్ కి దూరంగా ఉంటూ వారి భవిష్యత్తును రక్షించుకోవాలని తెలియజేశారు.ఈ కార్య క్రమంలో రక్షణాధికారి కె.ఎల్.మనోహర్, లీగల్ అధికారిని జె.సునీత, వన్ స్టాప్ సెంటర్, నాగమణి , ఏఎన్ఎం రమాదేవి, మహిళా సంరక్షణ కార్యదర్శి లు, మంగ, సామాజిక కార్యకర్త, ఈశ్వరమ్మ రమణి, సూపర్వైజర్స్, అంగన్వాడీ టీచర్స్ పిల్లలు పాల్గొన్నారు.

## అమ్మాయి కోసం గ్యాంగ్ వార్

మొదటి పేజీ తరువాయి...

హడలిపోయారు. వాహనాలతో బీభత్సం సృష్టించడంతోపాటు రాడ్లు, బేస్‌బాల్ స్టిక్స్‌తో పరస్పరం దాడులు చేసుకున్నారు. సినిమా స్టంట్లను మించిపోయిన ఈ ఘటనతో స్థానిక ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు లోనయ్యారు. సమాచారం అందుకున్న పటమట పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. అయితే, పోలీసులు వచ్చేసరికి లింగమనేని రోహిత్ అక్కడి నుండి పరారయ్యాడు. మరో యువకుడు బొల్లా ఓంను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ ఘర్షణ జరిగిన సమయంలో సదరు యువతి కూడా అక్కడే, కారులోనే ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. నగర నడిబొడ్డున పబ్లిక్ రోడ్డుపై ఇంతటి అరాచకానికి పాల్పడిన యువకులపై పోలీసులు కేసు నమోదు చేసి, పరారీలో ఉన్న రోహిత్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## రాజ్యసభ ఎన్నికలకు నగారా

మొదటి పేజీ తరువాయి...

ఇప్పుడే సందడి మొదలైంది. కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం.... మొత్తం 10 రాష్ట్రాల్లోని 24 రాజ్యసభ స్థానాలకు ఈ పోలింగ్ జరగనుంది. ఇందులో ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కర్ణాటక రాష్ట్రాల నుంచి అత్యధికంగా నాలుగు చొప్పున స్థానాలు ఉన్నాయి. అలాగే మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల నుంచి మూడు చొప్పున స్థానాలు, జార్ఖండ్ నుంచి రెండు స్థానాలు ఖాళీ అవుతున్నాయి. వీటితో పాటు ఈశాన్య రాష్ట్రాలైన మణిపూర్, మేఘాలయ, అరుణాచల్ ప్రదేశ్, మిజోరాంల నుంచి ఒకటో చొప్పున రాజ్యసభ స్థానానికి ఎన్నికలు జరగనున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు స్థానాలకు ఎన్నికలు జరగనుండటంతో అధికార, ప్రతిపక్ష పార్టీలు తమ అభ్యర్థులను ఖరారు చేసే పనిలో పడ్డాయి. అయితే దాదాపు ఈ స్థానాలన్నీ కూడా కూటమి ఖాతాలోకే వెళ్లే అవకాశం ఉంది. అయోధ్య రామిరెడ్డి, పిల్లి సుభాష్ చంద్రబోస్, పరిమల్ నత్వానీ, సాన సతీష్ బాబుల పదవీ కాలం పూర్తి కానుండగా... వీరి స్థానంలో కొత్త వాళ్లను ఎంపిక చేయాల్సి ఉంటుంది. ఈ సీట్ల కోసం టీడీపీలోని నేతలే కాకుండా... జనసేన నేతలు కూడా గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నారు.

**జూన్ 8 వరకు నామినేషన్ల గడువు**

ఈ రాజ్యసభ ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన కీలక తేదీలను ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడానికి జూన్ 8వ తేదీని ఆఖరి గడువుగా నిర్ణయించింది. అనంతరం నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ ప్రక్రియ ముగిసిన తర్వాత.. జూన్ 18న ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ నిర్వహిస్తారు. పోలింగ్ ముగిసిన వెంటనే అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. వివిధ రాష్ట్రాల అసెంబ్లీల్లో ఉన్న బలాబలాల ఆధారంగా ఆయా పార్టీల అభ్యర్థుల గెలుపోటములు ఖరారు కానున్నాయి.

## జులై 8 నుంచి భోగాపురం నుంచే

మొదటి పేజీ తరువాయి...

జారీ చేశాయి. 2026 జూలై 8వ తేదీ నుంచి స్కూట్ ఎయిర్‌లైన్స్‌కు సంబంధించిన అన్ని విమానాలు విశాఖపట్నం విమానాశ్రయం నుంచి కాకుండా.. కొత్తగా నిర్మించిన అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి నడుస్తాయని స్కూట్ ఎయిర్‌లైన్స్ సర్క్యులర్ జారీ చేసింది. విమానాశ్రయం మారినప్పటికీ, ఎయిర్‌పోర్ట్ కోడ్ 'వీటీజెడ్' గానే కొనసాగుతుందని తెలిపింది. చెక్-ఇన్ కౌంటర్లు, స్కూట్ ఎయిర్‌లైన్స్ కౌంటర్లు కొత్త విమానాశ్రయంలోని టెర్మినల్ 1 లోపల ఉంటాయని విమానయాన సంస్థ వెల్లడించింది. విమానం బయలుదేరే సమయానికి 2.5 గంటల (150 నిమిషాలు) ముందే చెక్-ఇన్ కౌంటర్లు తెరవబడతాయని తెలిపింది. అల్లూరి సీతారామరాజు అంతర్జాతీయ విమానాశ్రయం (భోగాపురం) విశాఖపట్నం సిటీ సెంటర్ నుంచి సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉంది. ప్రయాణికులు ఎలాంటి ఆలస్యం లేకుండా చెక్-ఇన్ ప్రక్రియలను పూర్తి చేసుకోవడానికి.. విమానం టైం కంటే కనీసం 120 నిమిషాల (2 గంటల) ముందే ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోవాలని స్కూట్ ఎయిర్ లైన్స్ సంస్థ సూచించింది.

## ఇన్వెస్టర్లకు వాట్సప్ కాల్ దూరం

మొదటి పేజీ తరువాయి...

రతనాల సీమగా మార్చడమే తమ అజెండా అని మంత్రి నారా లోకేశ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యుత్ ఛార్జీలు తగ్గించే దిశగా గొట్టిపాటి కృషి చేస్తున్నారని తెలిపారు. "11 నెలల్లో ప్రాజెక్టు సాధించడం వెనుక రైతుల త్యాగం ఉంది. ఆంధ్ర రాష్ట్రం మొత్తం జమ్మలమడుగు వైపు చూస్తోంది. ఈ ప్రాంతానికి అనేక పరిశ్రమలు వస్తున్నాయి. ఉపాధి కల్పన చంద్రబాబు వల్ల మాత్రమే సాధ్యం. ఉపాధి కల్పన మా బ్రాండు, గొడ్డలి జగన్ బ్రాండు. విశాఖ, అమరావతి, తిరుపతి ఎకనమిక్ రీజియన్లు నిర్మిస్తున్నాం. తిరుపతికి రాయల్ ఎన్‌ఫీల్డ్, ఫైటర్ జెట్ కంపెనీలు వస్తున్నాయి. గత పాలకులు కంపెనీలను తరిమేశారు. మీరు ఎలాంటి భరోసా ఇస్తారని ప్రశ్నించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అమలు చేసి చూపిస్తామని హామీ ఇచ్చాం. విధ్వంసం చేయడం నిమిషం పని, నిర్మించడం ఎంతో కష్టం" అని లోకేశ్ అన్నారు. రైతులను సేంద్రియ సాగువైపు ప్రోత్సహించాలి : రైతులను సేంద్రియ సాగువైపు ప్రోత్సహించాల్సిన అవసరముందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. జీరో బడ్జెట్ నేచురల్ ఫార్మింగ్ సీఎం చంద్రబాబు లక్ష్యమని చెప్పారు. కడప జిల్లా పర్యటనలో భాగంగా జమ్మలమడుగు నియోజకవర్గం ముద్దనూరు మండలం పెనికలపాడులో ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని లోకేశ్ సందర్శించారు.

# నాగబాబు సమక్షంలో పలువురు జనసేనలో చేరిక

**చోడవరం మే 22 జయ జయహే**

విశాఖపట్నం పర్యటనకు శుక్రవారం వచ్చిన ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు, జనసేన పార్టీ పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదల నాగబాబు సమక్షంలో చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ పీవీఎస్ఎన్ రాజు ఆధ్వర్యంలో పలువురు జనసేన పార్టీలో చేరారు వారందరినీ సాధనంగా ఆహ్వానించిన నాగబాబు పార్టీ కండువలు వేసి అభినందించారు. సుమారు ఐదు దశాబ్దాల నుండి చోడవరం నియోజకవర్గం రాజకీయాల్లో కొనసాగుతున్న సీనియర్ రాజకీయ నాయకులు కుశర్లపూడి గ్రామానికి చెందిన గండి సింహాద్రి, రోలుగుంట మండల పరిషత్ మాజీ అధ్యక్షురాలు గండి అరుణ క్రాంతి, కుశర్లపూడి గ్రామ మాజీ సర్పంచ్ గండి తాతాజీ , నీటి సంఘం అధ్యక్షులు గొల్లుకన్నబాబు , పాలకేంద్రం అధ్యక్షులు కేతిరెడ్డి జోగి నాయుడు, స్కూలు కమిటీ అధ్యక్షులు గొర్లె రాజిబాబు తదితరులు పార్టీలో చేరారు. వీరితో పాటు ఈ ప్రాంతానికి చెందిన సుమారు 20 మంది ముఖ్య నాయకులు కూడా చేరారు.ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ జనసేన పార్టీ అనేది కేవలం అధికారం కోసం వ్యక్తిగత స్వార్థం కోసం పవన్ కళ్యాణ్ ప్రారంభించలేదని ఆంధ్రప్రదేశ్ ప్రజల జీవితాల్లో ఉన్నతమైన అభివృద్ధిని ఆంధ్రప్రదేశ్ ప్రాంత అభివృద్ధిని కోరుకుంటూ గత 12 సంవత్సరాల కాలంలో అత్యంత అద్భుతమైన రీతిలో పార్టీని ముందు తీసుకెళ్లారని చెప్పారు. పార్టీ విధివిధానలకి లోబడి పార్టీ కోసం పనిచేస్తూ ప్రజల కోసం పనిచేయాలని జాయిన్ అయిన వారందరికీ ఆయన సూచించారు. చోడవరం నియోజవర్గం గ్రామీణ ప్రాంతానికి సంబంధించినది కాబట్టి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ పరిపాలన అందిస్తున్న సందర్భంలో




చోడవరం ప్రాంతానికి సంబంధించిన ప్రజోపయోగ కార్యక్రమాలను ప్రభుత్వ దృష్టి తీసుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. పార్టీలో పనిచేసే వారికి తప్పక ప్రాధాన్యత ఉంటుందని పార్టీతో పాటు ప్రభుత్వంలో కూడా సముచిత స్థానాలు వస్తాయని దానికి ఓపికతో సహనంతో చిత్తశుద్ధితో పార్టీలో పనిచేయాలని ఆయన అన్నారు.అలాగే పార్టీ పట్ల నిత్యం ఒక క్రమశిక్షణ కలిగిన జనసైనికుడిగా, నాయకుడిగా ప్రజలకోసం పార్టీ కోసం గత దశాబ్ద కాలం నుండి పనిచేస్తున్న పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజుని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రోలుగుంట మండల పార్టీ అధ్యక్షులు బలిజ మహారాజు , చోడవరం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లం మాధవి రామప్పరావు, చోడవరం పట్టణ అధ్యక్షులు కర్రి రమేష్ పార్టీ ముఖ్య నాయకులు లాలం నరసింగరావు, అనిమిరెడ్డి మహేశ్వరీ రమణ , కేశరపూడి శివాజి, శ్రీ పెద్దాడ నాగేశ్వరరావు , వజ్రపు రమేష్, సోమిరెడ్డి బాబ్జి పరవాడ నరసింహ మూర్తి , సోమల్ల నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## లో వోల్టేజ్ సమస్యను తీర్చండి

**దిత్యాడ రామకృష్ణారావు**

**విజయనగరం,మే 22: (జయ జయహే )**

కామాక్షి నగర్, విజయనగరం కాలనీ, అయ్యన్నపేట జంక్షన్, సుందరయ్య కాలనీ పరిసర ప్రాంతాల్లో లో వోల్టేజ్ సమస్యను తీర్చమని ప్రముఖ సామాజిక కార్యకర్త, జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) జనసేన యువ నాయకులు పత్రి సాయికుమార్ శుక్రవారం ఉదయం విజయనగరం శాసన సభ్యురాలు అదితి విజయలక్ష్మి నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రముఖ సామాజిక వేత్త,జనసేన పార్టీ సీనియర్ నాయకులు త్యాడ రామకృష్ణారావ , జనసేన యువనాయకులు పత్రి సాయికుమార్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా త్యాడ రామకృష్ణారావు(బాలు) మాట్లాడుతూ స్థానిక కామాక్షి నగర్, అయ్యన్నపేట జంక్షన్, సుందరయ్య కాలనీ, విజయనగరం కాలనీలలో కరెంటు ఉన్నా... ఏసీలు, ఇన్వర్టర్లు.. ఉన్నా.. ప్రజలందరూ లో వోల్టేజ్ వలన ఈ మండువేసవిలో అష్ట కష్టాలు పడుతున్నారని, మా వినతిని మన్నించి, లో వోల్టేజ్ సమస్యను పరిష్కరిస్తారని మా డివిజన్ ప్రజల తరపున కోరుకుంటున్నామని వినతి పత్రాన్ని అందజేశారు. దీనికి శాసనసభ్యురాలు అదితి విజయలక్ష్మి సానుకూలంగా స్పందించి సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు.



## అభివృద్ధి పనులకే కూటమి ప్రభుత్వం ప్రాధాన్యం: ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, జయజయహే ప్రతినిధి**

రాజమహేంద్రవరం నగర సమగ్రాభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక గౌతమి గ్రంథాలయం వద్ద సుమారు రూ.8 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం నగరంలోని మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందన్నారు.ప్రత్యేకంగా రద్దీ ప్రాంతాల్లో రోడ్ల మరమ్మతులు, డ్రెయినేజ్ వ్యవస్థ మెరుగుదల వంటి పనులను వేగవంతంగా చేపడుతున్నామని పేర్కొన్నారు. గౌతమి గ్రంథాలయం పరిసరాల్లో విద్యార్థులు, పుస్తక ప్రేమికులు, ఆసుపత్రికి వచ్చే ప్రజలు అధికంగా రాకపోకలు సాగిస్తుండటంతో రహదారి దెబ్బతిని ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని బీటీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టామని వివరించారు.అదే సమయంలో 35వ వార్డులో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ సమీపంలో రూ.50 లక్షలతో 15 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న రోడ్డు కమ్ డ్రెయినేజ్ పనులను పూర్తిచేసినట్లు తెలిపారు. అలాగే సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నుంచి బాబా గుడి వరకు ఇరువైపులా మేజర్ డ్రెయిన్స్ నిర్మాణానికి రూ.80 లక్షలు మంజూరు చేయించామని వెల్లడించారు.తుమ్మలోవ ప్రాంత ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజా సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ప్రస్తుతం ప్రతి వార్డులో అవసరమైన రోడ్లు, డ్రెయిన్లు, మౌలిక సదుపాయాల పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు.రాజకీయ ప్రదర్శనలు కాకుండా ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేసిన ఎమ్మెల్యే, పుష్కరాల నాటికి నగరంలోని అన్ని వార్డుల్లో అవసరమైన అభివృద్ధి పనులు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## నిడదవోలు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మహిళా భద్రతపై అవగాహన

**శక్తి టీం ఏఎస్ఐ గంగాధరరావు కీలక సూచనలు..**

**నిడదవోలు జయ జయహే ప్రతినిధి:**

తూర్పు గోదావరి జిల్లా పోలీసు అధికారి నరసింహాకిషోర్ ఆదేశాల మేరకు, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ ఆధ్వర్యంలో, నిడదవోలు సీఐ తిలక్ సూచనలతో నిడదవోలు ఆర్టీసీ కాంప్లెక్స్‌లో మహిళా మరియు బాలల భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నిడదవోలు ఎస్ఐ-2 జయరాజుతో పాటు నిడదవోలు సర్కిల్ శక్తి టీం ఏఎస్ఐ గంగాధరరావు, మహిళా కానిస్టేబుల్ శాంతి పాల్గొన్నారు. సుమారు 40 మంది ప్రయాణికులకు మహిళల భద్రత, బాలల రక్షణ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్ వంటి సోషల్ మీడియా వేదికల్లో వ్యక్తిగత ఫోటోలు, వీడియోలను నిర్లక్ష్యంగా షేర్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలపై వివరించారు. డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలకు భయపడవద్దని, అలాంటి ఘటనలు ఎదురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930కు సమాచారం అందించాలని సూచించారు.అలాగే గేమింగ్ ఫ్రాడ్స్, లోన్ యాప్ మోసాలు, ఆన్‌లైన్ మోసాలపై ప్రజలకు జాగ్రత్తలు తెలియజేశారు. శక్తి యాప్ ప్రత్యేకతలు, అత్యవసర పరిస్థితుల్లో దాని ఉపయోగాలను వివరించారు.ఇక ాఎమీా (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) సేవలపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. దూర ప్రాంతాలకు ప్రయాణాలు, పెళ్లిళ్లు లేదా ఆస్పత్రులకు వెళ్లే సందర్భాల్లో ఇళ్లకు మూడు నుంచి నాలుగు రోజులపాటు తాళాలు వేయాల్సి వస్తే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. పోలీసులు ఉచితంగా సీక్రెట్ కెమెరాలు అమర్చి ఆస్తి నేరాలను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి సైబర్ నేరాలపై జాగ్రత్తలు పాటించాలని పోలీసులు సూచించారు



## రెండు గ్రామాల ప్రజల సమస్య తీరేది ఎప్పుడు

**మాడుగుల మే 22 జయ జయహే**

మాడుగుల మండలం, ఎం కోటపాడు ఎం.కె , వల్లపురం సంబంధించిన సచివాలయం సిబ్బంది కొరత వలన ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చ మండల ఉపాధ్యక్షుడు తాటికొండ స్వామి మీడియా కి తెలియజేశారు. ఈ మేరకు శుక్రవారం ఎం పి డి ఒ కే అప్పారావు కి వినతిపత్రం అందజేశారు. సచివాలయం సిబ్బంది కొరత వలన ప్రజలు ఎంత ఇబ్బందులు పడుతున్నారో వివరించారు. ఈ కార్యక్రమంలో మాడుగుల మండల భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి మండల సతీష్ పాల్గొన్నారు.



## గోపూజతో ఘనంగా ముగిసిన ధార్మిక కార్యక్రమాలు

**కర్నూలు (జయ జయహే)**

ఆదోని పట్టణం, వసంత టాకీస్ సమీపంలోని శ్రీ రుక్మిణి పాండురంగస్వామి దేవస్థానం నందు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక, ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు శుక్రవారం వత్ససహిత గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలతో అత్యంత భక్తి శ్రద్ధలతో ముగిసినవి. ప్రతిరోజు ఇస్కాన్ ధర్మప్రచారకులు నిత్యతృప్తదాస్ చేసిన ధార్మిక ప్రవచనాలు, స్థానిక భజన మండలిచే నిర్వహించిన భజన కార్యక్రమాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షులు మహేంద్రకర్ లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు జె. ఈశ్వరరావు, కార్యదర్శి జవేల్కర్ బాబురావు, సంయుక్త కార్యదర్శి జె. వెంకటేశ్వరరావు, కోశాధికారి పతంగి నరసింగరావు, వడే రఘు, సూత్రవే ఆనంద్, సరోదే వెంకోబరావుతోపాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి పోటిలకు “వేమకోటి ధనుష్య దరహస్”

**- మోడరన్ పెంటాథ్లాన్ లో రాణించటం కష్టసాధ్యం**

**- రాష్ట్ర స్విమింగ్ వైస్ ప్రెసిడెంట్ హారిక ప్రసాద్**

**శ్రీకాకుళం. (జయ జయహే )**



జాతీయస్థాయి పోటిలకు వేమకోటి ధనుష్య దరహస్ ఎంపికయ్యారని, రాష్ట్ర స్విమింగ్ వైస్ ప్రెసిడెంట్ హారిక ప్రసాద్ అన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ పెంటాథ్లాన్ లో రాణించటం కష్టసాధ్యమని, పెంటాథ్లాన్ అనేది ఐదు విభిన్న క్రీడాంశాలను కలిపి ఆడే ఒక అత్యంత క్లిష్టమైన, సాహసోపేతమైన క్రీడ అని, ఈ ఆటలో రాణించడానికి, స్విమ్మింగ్, ఫెన్సింగ్, షూటింగ్ వంటి అంశాలలో కఠినమైన శిక్షణ అవసరమన్నారు. అలాంటి క్రీడల్లో రాణిస్తున్న వేమకోటి ధనుష్య దరహస్, విజయవాడలో జరిగిన పోటీలలో రజత పతకం సాధించి, గుజరాత్ విద్యాపీఠ యూనివర్సిటి, అహ్మదాబాద్ లో, మే 31నుండి, జూన్ 4వరకు జరగనున్న జాతీయ పోటీలకు ఎంపికయ్యారన్నారని, ధనుష్య దరహస్ కు అన్ని విధాల నా నుండి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. బీటెక్ చదువుతూ, మరో పక్క క్రీడల్లో రాణించటం హర్షణీయమన్నారు. ధనుష్య దరహస్ మాట్లాడుతూ నా తల్లితండ్రులు శ్రీధర్, కవిత, ప్రధాన కార్యదర్శి జ్యోతి, ముఖ్యంగా కోచ్ మురళి, అంతర్ జాతీయ వెటరన్ స్విమ్మర్ కాంతారావు, సూర్య, డీఎస్డివో మహేష్ బాబు తదితరులు అందించిన సహకారంతో ఈ స్థాయికి వచ్చానని, జాతీయ స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, సిక్కోలు ఋణం తీర్చుకుంటానని, బాగోద్వేగంతో తెలిపారు. ఈ సందర్భంగా హారిక ప్రసాద్ అభినందించి, జ్ఞాపికను అందించి దుస్సాలువాలతో ఘనంగా సత్కరించారు.ల

## గంజాయిపై జల్లెడ పట్టండి

**ప్రతి వాహనాన్ని ప్రతి దుకాణాన్ని తనిఖీ చేయండి**

**పోలీసులకు ఎమ్మెల్యే ఆదేశం**

**మాడుగుల మే 22 జయ జయహే**



అమ్మవారి జాతర నేపథ్యంలో అసాంఘిక కార్యక్రమాలకు చోటు లేకుండా చూడాలని ముఖ్యంగా గంజాయి పై ఉక్కుపాదం మోపాలని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానారాయణమూర్తి పోలీసులను ఆదేశించారు. శుక్రవారం మాడుగుల జరిగిన సమీక్ష సమావేశం లో ఆయన మాట్లాడుతూ గంజాయి రవాణా జరిగే అన్ని ప్రాంతాలపై ప్రత్యేకంగా ఉంచాలని ముఖ్యంగా పాన్ షాపులు, చిల్లర దుకాణాలు, మొబైల్ షాపులు వంటి వాటిని విస్తృతంగా తనిఖీలు చేయాలని, జాతరలో ఏర్పాటు చేసే దుకాణాల అన్నింటిపై ప్రత్యేకంగా వేసి తనిఖీలు ముమ్మరం చేయాలని సూచించారు. ఈ గంజాయి మూలంగా యువత నిర్వీర్యం అయిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మద్యానికి బానిసలు అయిన యువత గంజాయి కూడా అలవాటు పడ్డారని దీంతో చెడు అలవాటుల బారిన పడి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని అన్నారు. కాబట్టి గంజాయి పే జల్లెడ పట్టాలని సూచించారు. జాతర సందర్భంగా కాకుండా ఎప్పటికప్పుడు దీనిపై ప్రత్యేక నిఘాపెట్టాలని ఆదేశించారు. వడ్డాది నుంచి ఘాటి రోడ్డు, ఎం కోడూరు, తాటిపర్తి, మాడుగుల రహదారుల్లో విస్తృత తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు.



## గోంగూరలంకను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దే దిశగా చర్యలు

### ఎంపీ పురంధేశ్వరి

**కొవ్వూరు/ రాజమహేంద్రవరం:**

గోదావరి పుష్కరాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సమగ్ర చర్యలు చేపడుతోందని రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి తెలిపారు. శుక్రవారం కొవ్వూరు నియోజకవర్గంలోని వాడపల్లి సమీప గోంగూరలంక ప్రాంతాన్ని స్థానిక ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్ తదితర అధికారులతో కలిసి ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, పుష్కరాల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్ మీనాతో కలిసి ముఖ్యమంత్రితో సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ఘాట్ల ఆధునికీకరణ, రహదారుల విస్తరణ, యాత్రికులకు అవసరమైన సౌకర్యాల కల్పన వంటి అంశాలపై చర్చించినట్లు చెప్పారు. ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తోందని, పనులను నిరంతరం సమీక్షిస్తూ వేగంగా పూర్తి చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు వెల్లడించారు. గోంగూరలంక ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నామని ఎంపీ పేర్కొన్నారు. గోదావరి నదీ మధ్యలో ఉన్న ఈ ప్రాంతంలో నేల స్వభావం, పర్యావరణ పరిస్థితులు, అభివృద్ధి అవకాశాలపై అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలన నిర్వహించినట్లు తెలిపారు. అన్ని అంశాలు అనుకూలిస్తే పుష్కరాల నాటికి ప్రత్యేక థీమ్ పార్కును అభివృద్ధి చేయాలనే ఆలోచన ప్రభుత్వం పరిశీలిస్తోందన్నారు. మరో 15 నుంచి 20 రోజుల్లో సంబంధిత శాఖలతో సమావేశం నిర్వహించి తుది నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, గోంగూరలంకను ఆకర్షణీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని తెలిపారు. దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులను ఆకట్టుకునేలా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని పేర్కొన్నారు. ఈ పర్యటనలో పర్యాటక, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## వ్యూహాత్మక భాగస్వామ్యంతో బలపడుతున్న

# భారత్-ఇటలీ సంబంధాలు

**(సి.హెచ్.ప్రతాప్)**

ప్రపంచ రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థలు వేగంగా మారుతున్న ఈ కాలంలో వ్యూహాత్మక భాగస్వామ్యాల ప్రాధాన్యం మరింత పెరుగుతోంది. ఈ నేపథ్యంలో భారత ప్రధాని మోదీ మరియు ఇటలీ ప్రధాని మెలోనీ మధ్య రోమ్‌లో జరిగిన సమావేశం భారత్--ఇటలీ సంబంధాలను కొత్త దశలోకి తీసుకెళ్లింది. ఇరు దేశాలు తమ సంబంధాలను "ప్రత్యేక వ్యూహాత్మక భాగస్వామ్యం" స్థాయికి పెంచుతున్నట్లు ప్రకటించడం అంతర్జాతీయ వేదికలపై విశేష ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ నిర్ణయం రాజకీయ, రక్షణ, ఆర్థిక, సాంకేతిక రంగాల్లో మరింత విస్తృత సహకారానికి మార్గం సుగమం చేస్తోంది.



ప్రస్తుతం భారత్--ఇటలీ ద్వైపాక్షిక వాణిజ్య పరిమాణం సుమారు పద్నాలుగు బిలియన్ యూరోల స్థాయిలో ఉంది. దీనిని 2029 నాటికి ఇరవై బిలియన్ యూరోల వరకు పెంచాలనే లక్ష్యాన్ని ఇరు దేశాలు నిర్దేశించుకున్నాయి. "భారత్--ఇటలీ సంయుక్త వ్యూహాత్మక కార్యాచరణ ప్రణాళిక 2025--2029" ద్వారా వాణిజ్యం, పెట్టుబడులు, పరిశోధన, ఆవిష్కరణలు, అంతరిక్షం, రక్షణ వంటి కీలక రంగాల్లో భాగస్వామ్యాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఇది కేవలం వాణిజ్య ఒప్పందంగా కాకుండా భవిష్యత్ అవసరాలకు అనుగుణమైన సమగ్ర అభివృద్ధి రూపకల్పనగా కనిపిస్తోంది.

ఇటలీ ఇప్పటికే భారతదేశంలో నాలుగు వందలకుపైగా సంస్థల ద్వారా పెట్టుబడులు పెట్టి బలమైన ఆర్థిక అనుబంధాన్ని ఏర్పరచుకుంది. యంత్రాంగ తయారీ, ఫ్యాషన్, ఆటోమొబైల్, మౌలిక వసతులు, ఆహార ప్రాసెసింగ్ రంగాల్లో ఇటలీకి ఉన్న నైపుణ్యం భారత పారిశ్రామిక రంగానికి ఉపయోగపడుతోంది. మరోవైపు ప్రపంచంలో వేగంగా ఎదుగుతున్న భారత మార్కెట్ ఇటలీ సంస్థలకు విశాల అవకాశాలను అందిస్తోంది. ఈ పరస్పర అవసరాలే ఇరు దేశాలను మరింత దగ్గర చేస్తున్నాయి.



ప్రత్యేకంగా కృత్రిమ మేధస్సు, విద్యుత్ వాహనాలు, గ్రీన్ ఎనర్జీ, శక్తి నిల్వ వ్యవస్థలు, ఔషధ తయారీ, విమానయాన పరిశ్రమల రంగాల్లో సంయుక్త పరిశోధనలు చేపట్టే అవకాశాలు విస్తరిస్తున్నాయి. "ఇన్నోవేట్ ఇండియా" వంటి కార్యక్రమాల ద్వారా ఇటలీ తన సాంకేతిక పరిజ్ఞానాన్ని భారతదేశంతో పంచుకునేందుకు సిద్ధమవుతోంది. దీనివల్ల భారత యువతకు అధునాతన నైపుణ్యాలు, పరిశోధనా అవకాశాలు, అంతర్జాతీయ ఉపాధి మార్గాలు మరింత అందుబాటులోకి వచ్చే అవకాశముంది.

రక్షణ రంగంలో కూడా ఇరు దేశాల సహకారం కొత్త దశలోకి ప్రవేశించే సూచనలు కనిపిస్తున్నాయి. సముద్ర భద్రత, రక్షణ సాంకేతికత, ఉమ్మడి తయారీ, సైబర్ భద్రత వంటి అంశాల్లో భాగస్వామ్యం పెరిగితే అది ఇండో--పసిఫిక్ ప్రాంతంలో వ్యూహాత్మక సమతుల్యతకు దోహదపడుతుంది. అంతేకాక గ్లోబల్ సరఫరా గొలుసుల్లో చైనాపై ఆధారాన్ని తగ్గించేందుకు భారత్--ఇటలీ భాగస్వామ్యం కీలకంగా మారవచ్చు.

భారత్--ఇటలీ సంబంధాలు ఇకపై కేవలం ఉత్పత్తుల మార్పిడికే పరిమితం కావడం లేదు. సాంకేతికత, నైపుణ్యాలు, పరిశోధన, సంస్కృతి, పెట్టుబడుల సమన్వయంతో మరింత లోతైన వ్యూహాత్మక బంధంగా రూపుదిద్దుకుంటున్నాయి. మోదీ--మెలోనీ సమావేశం ఆ మార్పుకు బలమైన పునాది వేసిన కీలక ఘట్టంగా చరిత్రలో నిలిచే అవకాశముంది.

# ప్రస్తుత సంక్షోభంలో పొదుపు చర్యల ఆవశ్యకత

**(సి.హెచ్.ప్రతాప్)**

**ప్రపంచవ్యాప్తంగా కొనసాగుతున్న యుద్ధ ఉద్రిక్తతలు, ముడి చమురు ధరల పెరుగుదల, సరఫరా వ్యవస్థల అంతరాయం, పెరుగుతున్న ద్రవ్యోల్బణం కారణంగా సాధారణ ప్రజల జీవనం మరింత భారంగా మారుతోంది. ఆహార పదార్థాలు, ఇంధనం, విద్యుత్, గృహ అవసరాల ధరలు నిరంతరం పెరుగుతుండటంతో కుటుంబాల ఆర్థిక స్థితి ఒత్తిడికి లోనవుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం మాత్రమే కాకుండా ప్రతి పౌరుడు కూడా పొదుపు, మితవ్యయం, వనరుల సమర్థ వినియోగం వైపు అడుగులు వేయడం అత్యవసరంగా మారింది.**



భారతీయ సంస్కృతిలో పొదుపుకు ప్రత్యేక స్థానం ఉంది. "అవసరానికి మించి ఖర్చు చేయవద్దు" అనే జీవన విధానం ఒకప్పుడు ప్రతి ఇంటిలో కనిపించేది. కానీ ఆధునిక వినియోగ సంస్కృతి ప్రభావంతో అవసరం కన్నా ఆకర్షణలకు ఎక్కువ ప్రాధాన్యం పెరిగింది. ఇప్పుడు ఏర్పడిన ఆర్థిక సంక్షోభం ప్రజలను మళ్లీ మితవ్యయ జీవన విధానం వైపు ఆలోచించేలా చేస్తోంది.

ప్రభుత్వ స్థాయిలో కూడా పొదుపు చర్యలు అత్యంత అవసరం. అనవసర ఖర్చులను తగ్గించడం, ప్రభుత్వ కార్యాలయాల్లో విద్యుత్ వినియోగ నియంత్రణ, అధిక వ్యయ కార్యక్రమాలపై పునర్విమర్శ, ఇంధన దిగుమతులపై ఆధారాన్ని తగ్గించే చర్యలు చేపట్టాలి. ముఖ్యంగా సౌరశక్తి, గ్రీన్ హైడ్రోజన్, బయో గ్యాస్ వంటి ప్రత్యామ్నాయ ఇంధన రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా భవిష్యత్తులో ఇంధన వ్యయ భారం తగ్గించవచ్చు. ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడం ద్వారా ఇంధన వినియోగాన్ని తగ్గించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడవచ్చు.

కుటుంబ స్థాయిలో చిన్న చిన్న పొదుపు అలవాట్లు కూడా పెద్ద మార్పును తీసుకురాగలవు. అవసరం లేని విద్యుత్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వృథాను నివారించడం, విలాసవంతమైన ఖర్చులను నియంత్రించడం, స్థానిక ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇవ్వడం వంటి చర్యలు కుటుంబ ఆర్థిక స్థిరత్వాన్ని పెంచుతాయి. అప్పుల ఆధారిత జీవన విధానానికి దూరంగా ఉండటం కూడా ఈ కాలంలో ఎంతో ముఖ్యం.

ప్రస్తుత పరిస్థితుల్లో ఆహార భద్రత కూడా ప్రధాన అంశంగా మారింది. ఇంటి వద్ద చిన్న స్థాయిలో కూరగాయల సాగు, ఆహార పదార్థాల వృథాను తగ్గించడం, అవసరానికి తగ్గట్టుగా వినియోగం అలవాటు చేసుకోవడం సమాజానికి మేలు చేస్తాయి. ఒక కుటుంబం పొదుపు చేస్తే అది వారి భవిష్యత్తును రక్షిస్తుంది; సమాజం మొత్తం మితవ్యయం పాటిస్తే దేశ ఆర్థిక వ్యవస్థకు స్థిరత్వం లభిస్తుంది.

డిజిటల్ వినియోగం పెరిగిన ప్రస్తుత కాలంలో కూడా ఆర్థిక క్రమశిక్షణ అత్యంత అవసరం. ఆకర్షణీయ ఆన్‌లైన్ కొనుగోళ్లు, అవసరం లేని వినోద వ్యయాలు, అధిక విలాస జీవనం కుటుంబాలపై అదనపు భారం మోపుతున్నాయి. సంపాదనకు తగ్గట్టుగా ఖర్చు చేయడం, కొంత మొత్తాన్ని భవిష్యత్తు అవసరాల కోసం నిల్వ చేయడం ప్రతి కుటుంబం అలవాటు చేసుకోవాలి.

యుద్ధాలు ఎప్పటికీ శాశ్వతం కావు. కానీ వాటి ప్రభావాలు సాధారణ ప్రజల జీవితాలపై దీర్ఘకాలం నిలుస్తాయి. అందువల్ల ప్రస్తుత సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి ప్రభుత్వాలు బాధ్యతాయుత విధానాలు అవలంబించాలి; ప్రజలు జాగ్రత్తగల వినియోగ దృక్పథాన్ని అలవాటు చేసుకోవాలి. పొదుపు అనేది కేవలం డబ్బు నిల్వ చేయడం మాత్రమే కాదు --- అది భవిష్యత్తుపై బాధ్యత, దేశ ఆర్థిక స్థిరత్వంపై చైతన్యం, సామాజిక కర్తవ్యానికి ప్రతీక.



## రాష్ట్ర వైఎస్ఆర్సిపి కమిటీలో

# ఇద్దరికీ అవకాశం

### పార్టీ బలోపేతానికి సమగ్ర కార్యాచరణలు

**టెక్కలి మే 22 జయ జయహే**

రాష్ట్ర వ్యాప్తంగా వైయస్సార్సీపి క్షేత్రస్థాయిలో బలోపేతానికి సమగ్ర కార్యాచరణలతో రాబోయే ఎన్నికలకు సిద్ధం కావడానికి పక్కా ప్రణాళికలు సిద్ధం మౌతునట్లు పార్టీ శ్రేణులు ఐక్యమత్యంతో పని చేసేందుకు పటిష్టమైన కమిటీలను ఏర్పాటు చేసుకుంటుంది. ఇందులో భాగంగా రాష్ట్ర కమిటీ లో టెక్కలి నియోజకవర్గం నుంచి కష్టపడి పనిచేసే కేడర్ను పదోన్నతులు కల్పిస్తుంది, ఈ మేరకు పార్టీ కేంద్ర కార్యాలయం ద్వారా పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా నందిగాం మండలం ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి, ఐటీ విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కనితి నారాయణమూర్తిని, నియమించారు, వైయస్సార్సీపి అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో రాష్ట్రస్థాయిలో ఉన్నతమైన స్థానం కల్పించిన పార్టీ అధినేతకు, పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలుపుతూ మాకు ఇచ్చిన బాధ్యతలకు కట్టుబడి మరింత బాధ్యతతో పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఇద్దరు నాయకులు స్పష్టం చేశారు ,రాష్ట్ర విభాగాల్లో ఇరువురికి ఉన్నతమైన స్థానం కల్పించడం పట్ల నియోజకవర్గంలోని వైయస్సార్సీపి ప్రజాప్రతినిధులు కార్యకర్తలు స్నేహితులు, వైయస్సార్సీపి శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

# మోదమ్మ జాతరలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

### జాతర సమీక్షలో ఎమ్మెల్యే బండారు

**మాడుగుల మే 22 జయ జయహే**



వచ్చే నెల రెండో తేదీన అత్యంత వైభవంగా నిర్వహించనున్న మాడుగుల శ్రీ మోదకొండమ్మ వారి జాతర విజయవంతం అయ్యేవిధంగా అన్ని వర్గాల వారు సహకార అందించాలని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మాడుగుల గృహంలో నిర్వహించిన జాతర సమీక్ష సమావేశంలో ఆయన వివిధ అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా సుదూర ప్రాంతాల నుంచి తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు సమస్యలు తలెత్తకుండా ఉ ఒడేందుకు అధికారులు తగు చర్యలు చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా పారిశుధ్యం పట్ల స్థానిక పంచాయతీ ప్రత్యేక శ్రద్ధ వహించి సిబ్బందిని అందుబాటులో ఉంచాలని, బ్లీచింగ్ ఫినాయిల్ వంటివి కూడా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అలాగే తాగునీటి సమస్య కూడా తలెత్తకుండా చూడాలని గ్రామీణ మంచినీటి సరఫరాధికారులను ఆదేశించారు. అలాగే పండగ సందర్భంగా విద్యుత్ సరఫరాకు ఎటువంటి ఆటంకం లేకుండా ప్రత్యేక ట్రాన్స్ఫార్మర్లు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. అలాగే రవాణా శాఖ విషయంలో కూడా ఆర్టీసీ అధికారులు ప్రత్యేకత చూపాలని సూచించారు అనకాపల్లి నర్సీపట్నం విశాఖపట్నం డిపో నుంచి ప్రత్యేక బస్సులు నిర్వహించాలని సమయాలు పాటించాలని సూచించారు. అయితే అనకాపల్లి డిపో నుంచి అదనంగా పది బస్సులు నిర్వహిస్తామని డిపో మేనేజర్ తెలిపారు. ప్రతిరోజు కూడా మాడుగుల నుంచి వైజాగ్ ప్రయాణించే బస్సులు పాటించడం లేదని పలువురు ఎమ్మెల్యేకి ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా శాంతిభద్రతల విషయంలోనూ, ట్రాఫిక్ విషయంలోనూ పోలీసు వారు ప్రత్యేక చొరకు తీసుకోవాలని సూచించారు. అదనప సిబ్బందిని రప్పించాలన్నారు అయితే ఈ జాతర నిమిత్తం 250 మంది అదనపు సిబ్బంది వస్తున్నట్టు ఎస్సై నారాయణరావు తెలిపారు. జాతర సందర్భంగా అశ్లీల నృత్యాలు వంటివి నిర్వహించవద్దని సూచించారు. అలాగే ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఉ ఒడేందుకు బస్సులు రాకపోకలపై నిబంధనలు విధిస్తున్నామని, ఇటు కండివరం రోడ్డు, అటు భయపాస్డు రోడ్డు, ఇటు హై స్కూల్ రోడ్డు, మురపక్క సాగరం రోడ్డులో వాహనాలు నిలిపి చేస్తామని తెలిపారు. అయితే మాడుగుల ఘాటి రోడ్డు రహదారి గతుకులు మాయంగా ఉందని, తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించిగా శనివారం నుంచి మరమతు పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ రహదారి నిర్మాణానికి 50 లక్షల రూపాయలు మంజూరు అయినప్పటికీ తారు లేకపోవడంతో పనులు ప్రారంభించలేదన్నారు. ఇక అగ్నిమాపక సిబ్బంది కూడా తమ వాహనాలు సిబ్బందితో అప్రమత్తంగా ఉండాలన్నారు. జాతర సందర్భంగా భక్తులకు ఎటువంటి అనారోగ్య సమస్యలు ఎదురైన అప్రమత్తంగా ఉండేందుకు ప్రత్యేక వైద్య శిబిరాలు నిర్వహించాలని, అంబులెన్సులు అందుబాటులో ఉంచాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారులను ఆదేశించారు. అలాగే జాతర సందర్భంగా ప్రజలకు గ్యాస్ సమస్య తల ఎత్తకుండా చూడాలని తహసిల్దార్ను ఆదేశించగా, జాతర నిమిత్తం 2000 సిలిండర్లను అందుబాటులో ఉ ంచుతున్నామని తాసిల్దార్ రమాదేవి తెలిపారు. జాతర సందర్భంగా తగు సేవలు అందించేందుకు వెలుగు ఆశ కార్యకర్తలను అందుబాటులో ఉంచాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధి పనులపై చర్చ జరిగినప్పుడు ఉపాధి పనుల్లో దోపిడీ జరుగుతుందని అధికారులు దాన్ని అరికట్టాలని ఆదేశించారు. అలాగే బ్రిడ్జిలు వద్ద మంచినీటి బావిల వద్ద మంచినీటి పథకాలు వద్ద ఇసుక తప్పక నిర్వహిస్తే కటింగ్ చర్యలు చేపట్టాలని రెవెన్యూ పోలీస్ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అలాగే జాతర సందర్భంగా ఎక్కడికి అక్కడ తనిఖీలు నిర్వహించాలని పోలీసువారిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో ఆలయ కమిటీ చైర్మన్ ఉప్పల అప్పలరాజు, జిల్లా పంచాయతీ అధికారి ఈ సందీప్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఎం హైమావతి, తహసీల్దార్ రమాదేవి, ఎండిఓ కే అప్పారావు, డిప్యూటీ డిఎంహెచ్వో చంద్రశేఖర్, విద్యుత్ సురేష్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ డీఏ జి ప్రకాష్, ఏఈ నాగమల్లేశ్వరి, ఆలయ కమిటీ సభ్యులు ఎస్ శ్రీనివాసరావు, దంగేటి సూర్యారావు, టిడిపి పట్టణ పార్టీ అధ్యక్షుడు పుప్పాల లక్ష్మీనారాయణ, మండల పార్టీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం సన్యాసిరావు పుప్పాల రమేష్, జనసేన నాయకులు శివాజీ, అచ్యుతరావు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## మహానాడు స్థానిక వీక్షణ ఏర్పాట్లపై గంటా సమీక్ష

**భీమిలి, మే 22: (జయ జయహే)**

మహానాడు కార్యకలాపాల వీక్షణకు నియోజకవర్గం పరిధిలోని 12 క్లస్టర్ లలో ఏర్పాట్లు చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. హిందూపురం ఎంపీ బీకే పార్థసారథితో కలిసి భీమిలి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం పార్టీ నాయకులతో ఆయన సమావేశమయ్యారు. ఈసారి మహానాడు వర్చువల్ గా నిర్వహించనున్న నేపథ్యంలో ఈనెల 27, 28 తేదీల్లో స్థానికంగా చేయాల్సిన ఏర్పాట్ల గురించి చర్చించారు. సమావేశ ప్రాంగణాలు ఖరారు చేసుకోవాలని, ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు క్లస్టర్ ల వారీగా నాయకులు, కార్యకర్తలు విధిగా హాజరు కావాలన్నారు. ఎల్.ఈ.డి. స్క్రీన్లు, ఇంటర్నెట్ కనెక్షన్, కంప్యూటర్ ఆపరేటర్ వంటి సౌకర్యాలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. నగరాలు, నాగవంశీయుల సామాజిక భవన నిర్మాణాల కోసం భీమిలి పరిసర ప్రాంతాల్లో ప్రభుత్వ భూమి కేటాయిస్తామని గతంలో హామీ ఇచ్చినట్లు మూడు స్థలాలను పరిశీలించామని వెల్లడించారు. ఆయా వర్గాల అభిప్రాయాలు తీసుకున్న తర్వాత స్థలంపై నిర్ణయం తీసుకుంటామన్నారు.

**గ్రామీణ క్రీడలు నిర్వహించండి**

భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో క్రీడలు నిర్వహించాలని గంటా శ్రీనివాసరావు అన్నారు. మహిళలకు కోలాటం, త్రో బాల్ పోటీలు, పురుషులకు క్రికెట్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను జరపాలన్నారు. ఆగస్టు 15 వ తేదీ స్వాతంత్ర్య దినోత్సవం నాటికి ఈ పోటీలు పూర్తి చేయాలని సూచించారు. పార్టీ నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పుడు, సరగడ అప్పారావు, గొలగాని నరేంద్ర, గాడు చిన్ని కుమారి లక్ష్మి, లొడగల అప్పారావు, దండి వెంకటేష్, నాగోతి వెంకట సత్యనారాయణ, కానూరు అచ్యుతరావు, సింగపూర్ బుజ్జి, మామిడి దుర్గారావు, గరే సదానంద తదితరులు పాల్గొన్నారు.



## రూ. 34 కోట్లతో భీమిలి టూ నర్సీపట్నం రోడ్డు విస్తరణ

### నాలుగు లేన్లుగా ఏర్పాటుకు ఎమ్మెల్యే గంటా శంకుస్థాపన

**భీమిలి, మే 22, జయ జయహే**

భీమిలి - నర్సీపట్నం రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శుక్రవారం శంకుస్థాపన చేశారు. కుమ్మరిపాలెం నుంచి వై జంక్షన్ వరకు ప్రస్తుతం 2 లేన్లుగా ఉన్న 6 కిలో మీటర్ల రోడ్డును 4 లేన్లుగా విస్తరించనున్నారు. దీని కోసం ప్రభుత్వం రూ.34 కోట్లు కేటాయించింది. ఈ సందర్భంగా గంటా మాట్లాడుతూ నిర్దేశించిన 18 నెలల్లో నాణ్యతతో రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ రోడ్డును విస్తరించి అభివృద్ధి చేయడం వల్ల వేలాది వాహన చోదకులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు వెంకటప్పుడు, కురుమిన రామస్వామి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.



## వంట గ్యాస్ రాదు... కట్టెలు దొరకవు

### కొయ్యూరులో గ్యాస్ కష్టాలు.

**కొయ్యురు : (జయ జయహే )న్యూస్ మే 23**

కొయ్యూరు మండల కేంద్రంలో వంట గ్యాస్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో ప్రజలు, ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గ్యాస్ సిలిండర్ వాహనం మండల కేంద్రానికి వచ్చినా వినియోగదారులకు సరిపడా సిలిండర్లు ఇవ్వకపోవడంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కొయ్యూరు వరకు గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయకుండా బ్లాక్ మార్కెట్‌లో అమ్ముడవుతున్నాయని వినియోగదారులు ఆరోపిస్తున్నారు. కనీసం 15 రోజులకు ఒకసారి గ్యాస్ సిలిండర్ సరఫరా చేయాలని డిమాండ్ చేస్తున్నారు. చింతపల్లి నుండి సుమారు 70 కిలోమీటర్ల దూరంలోని మండల కేంద్రానికి గ్యాస్ సరఫరా చేయడం వలన వినియోగదారులపై అదనపు భారం పడుతోంది. అంతంత మాత్రంగా సరఫరా చేస్తున్న హెచ్.పీ గ్యాస్ సిలిండర్లు మధ్యలోనే మాయమవుతున్నాయి అని అంటున్నారు. కొయ్యూరు మండల కేంద్రంలో గ్యాస్ గోడౌన్ ఏర్పాటు చేయాలని వినియోగదారులు కోరుతున్నారు. సింగవరం సమీపంలో గ్యాస్ గోడౌన్ భవనం నిరుపయోగంగా ఉందని, ఆ భవనాన్ని గ్యాస్ ఉపయోగించుకుంటే మండల వాసులకు గ్యాస్ కష్టాలు తీరుతాయని సూచిస్తున్నారు. అధికారులు స్పందించి కొయ్యూరులో గ్యాస్ గోడౌన్ ఏర్పాటు చేస్తే ఎంతో మేలు జరుగుతుందని వినియోగదారులు కోరుకుంటున్నారు.

## ఉక్కపోతకు ఉపశమనం...!

### - పిడుగులతో నగరంలో వర్షం
### - నిలచిపోయిన విద్యుత్
### - కంట్రోల్ రూం ఏర్పాటు చేసిన ఈపీడీసీఎల్

**విశాఖపట్నం, మే 22, జయ జయహే :**

గత కొద్ది రోజులుగా ప్రచండ భానుడి అగ్నికీలలకు ఉసూరుమంటున్న ప్రజలు శుక్రవారం రాత్రి ఉపశమనం పొందారు. ఓ పది నిమిషాల పాటు కురిసిన వర్షానికి వాతావరణం చల్లబడింది. దీంతో కాసింత ఊపిరి తీసుకున్నారు. సింహాచలంలో భారీ వర్షం కురిసినట్టు వార్తలు అందుతున్నాయి. అలాగే బీచ్ రోడ్డులోనూ గట్టిగానే వర్షం పడింది. అయితే 104 ఏరియా బాపూజీ నగర్లో పిడుగుపాటుకు ఓ కొబ్బరి చెట్టు తగలబడిపోయింది. భారీ శబ్దాలతో వాతావరణం ఒక్క సారిగా మారిపోయి ఉరుములు...మెరుపులతో విశాఖపై విరుచుకుపడడంతో నగర ప్రజలు తీవ్ర భయభ్రాంతులకు గురయ్యారు. అయితే తీవ్ర ఎండలకు విద్యుత్ డిమాండ్ పెరిగిపోవడంతో విద్యుత్ సమస్యలుంటే 0891 2718091కు ఫోన్ చేసి వివరాలు తెలపాలని ఈపీడీసీఎల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జి. శ్యాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇదిలా ఉంటే భారీ వర్షం కారణంగా నగరంలో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలచిపోయింది



## టిడిపిలో చేరిన 92 మంది కళాసిలు

**మాడుగుల మే 22 జయ జయహే**

మాడుగుల గ్రామంలో గల 92 మంది కలాసి యూనియన్ సభ్యులు శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఏఎంసీ చైర్మన్ పి అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నూతనంగా చేరిన వారందరినీ ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించి వారికి పార్టీ కండువాలు కప్పి అభినందించారు. మాడుగుల పట్టణంలో తెలుగుదేశం పార్టీ మరింత అభివృద్ధికి తగు కృషి చేయాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా అప్పలరాజును ను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు ఎన్ సన్యాసిరావు, పి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పి లక్ష్మీనారాయణ, పార్టీ నాయకులు కే నానాజీ,పి రాము, బి నాయుడు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## సమ్మర్ క్యాంపులో పోషకాహారం పంపిణీ

**విశాఖపట్నం, మే 22, జయ జయహే :**



సమ్మర్ కోచింగ్ లో భాగంగా పిల్లలకు పోషకాహారం అందజేసి, జిల్లా లెవల్లో పదకాలు సాధించినవారిని మల్కాపురం పారిశ్రామిక ప్రాంత మాజీ కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు అభినందించారు. చింతలలోవ లోని బాక్సింగ్ కోచ్ రామారావు ఆధ్వర్యంలో జేబీసీ బాక్సింగ్ క్లబ్ ను శుక్రవారం సందర్శించి జిల్లా లెవల్లో పతకాలు సాధించిన ప్రతిభావంతులైన క్రీడాకారులకు అభినందనలు తెలుపుతూ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ మీ అందరి కష్టం, పట్టుదల, క్రమశిక్షణ, క్రీడల పట్ల ప్రేమ నన్ను ఎంతో సంతోషపరచిందన్నారు. బాక్సింగ్ ఒక గొప్ప క్రీడ ఇది శరీరాన్ని దృఢంగా మాత్రమే కాకుండా, మనసును దృఢంగా, అత్మవిశ్వసాన్ని పెంచుతుందని, ప్రతిరోజు సాధన చేస్తూ మీ లక్ష్యాలను చేరుకోవడానికి, ఓటమిని భయపడకుండా ప్రతి దానిని మీ విజయానికి మెట్టుగా మార్చుకోండని పిలుపునిచ్చా,రు. క్రమశిక్షణ, నిబద్ధత, నియమనిష్ఠతో ఉంటే ఏదైనా సాధించవచ్చునని గుర్తు చేస్తూ క్రీడలో ప్రతి విజయం మీ జీవితంలో గొప్ప విజయానికి మార్గం చూపుతుందన్నారు.

## అక్రమ పశువుల రవాణాపై కట్టుదిట్టమైన నిఘా

### సీఐ బి. శ్రీనివాసరావు..

**కొయ్యురు : (జయ జయహే )న్యూస్ మే 23**



అల్లూరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జంతు సంరక్షణ చట్టాల అమలు, అక్రమ పశువుల రవాణా నియంత్రణ మరియు జంతువులపై క్రూరత్వం నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు కొయ్యూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. శ్రీనివాసరావు తెలిపారు. గౌరవ హైకోర్టు మరియు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం బక్రీద్ పండుగ సందర్భంగా అక్రమ పశువుల రవాణా, చట్ట విరుద్ధ కార్యకలాపాలపై కఠిన నిఘా ఏర్పాటు చేశామన్నారు. చెక్ పోస్టులు, ప్రధాన రహదారులు మరియు సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.పశువుల రవాణా సమయంలో సంబంధిత చట్టాలు, రవాణా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.ఎవరైనా చట్ట విరుద్ధంగా పశువుల రవాణా, జంతువులపై క్రూరత్వం లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించినట్లయితే వెంటనే సమీప పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసు శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

For a pure tomorrow.. జయహే

# ప్రియురాలిని హత్య చేయాలని పన్నిన కుట్ర భగ్నం

**- అనుమానంతో దాడి చేసిన కార్తీక్ అరెస్ట్**

**- ప్రాణాపాయం నుంచి బయటపడిన ఆషా**

**- కార్తీక్‌పై రౌడీషీట్ ఉందన్న సీఐ శ్రీధర్**

**విశాఖపట్నం, మే 22, జయ జయహే :**



భీమిలి మండలం కాపులుప్పాడ లేఔట్లో అపస్మారక స్థితిలో గుర్తించిన తోటపల్లి ఆషా కేసులో నిందితుడు కొయ్య కార్తీక్ ను భీమిలి పోలీసులు శుక్రవారం అరెస్ట్ చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను భీమిలి ఇన్చార్జి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు సి.ఐ శ్రీధర్ మాట్లాడుతూ వివాహితులైన కొయ్య కార్తీక్ మరియు తోటపల్లి ఆషా గత 13 సంవత్సరాలుగా సహ జీవనం కొనసాగిస్తున్నారన్నారు. ఇటీవల ఆషా మరొకరితో సంబంధం పెట్టుకుందనే అనుమానంతో కార్తీక్ ఆమెను హత్య చేయాలని ముందుగానే పథకం రచించి నట్లు తెలిపారు . ఈ సంబంధం కారణంగా ఇరు కుటుంబాల మధ్య తరచూ వివాదాలు జరుగు తున్నాయని చెప్పారు. ఈ నెల 19వ తేదీ మధ్యాహ్నం మూడు గంటల సమయం లో మిథిలాపురి కాలనీ డబుల్ రోడ్లోని గోల్డ్ షాప్ లో పనిచేస్తున్న అషాను పని ఉందని చెప్పి కార్తీక్ తన బైక్ పై ఎక్కించుకుని కాపులుప్పాడ లే ఔట్కు తీసుకెళ్లి అక్కడ ఇద్దరి మధ్య ఘర్షణ జరిగి ఆషాపై తీవ్రంగా దాడి చేసిన అనంతరం వెంట తీసుకెళ్లిన బైండింగ్ వైర్‌తో గొంతు బిగించి హత్య చేయడానికి ప్రయత్నించి నట్లు వివరించారు. ఆ తరువాత ఆమెను తుప్పల్లో పడేసి అక్కడి నుంచి పరారైనట్లు తెలిపారు. స్థానికుల సమాచారంతో 20వ తేదీ ఉదయం గ్రేహౌండ్స్ పోలీసులు అపస్మారక స్థితిలో ఉన్న ఆషాను గుర్తించి భీమిలి పోలీసులకు సమాచారం అందించారు . ఇదే సమయంలో 19వ తేదీ నుంచి ఆషా కనిపించడం లేదని ఆమె మేనత్త తోటపల్లి సావిత్రి పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందు తున్న ఆషా ప్రస్తుతం కోలు కుంటోందని ప్రాణాపాయం నుంచి బయటపడిందని సి.ఐ శ్రీధర్ వెల్లడించారు. విశాఖ నగర పోలీస్ కమి షనర్ ప్రత్యేకంగా వైద్య బృందాన్ని ఏర్పాటు చేసి చికిత్స అందించారని తెలిపారు నిందితుడు కొయ్య కార్తికె పై ఇప్పటికే రౌడీ షీట్ నమోదై ఉందని పోలీసులు పేర్కొన్నారు. భీమిలి ఎస్.ఐలు జీ. సురేష్. ఎన్. గౌరీ,లలిత ఆదిత్యతో పాటు కానిస్టేబుళ్లు కె.సంతోష్ ఎం. మోహన్ కలిసి శు క్రవారం కాపు లుప్పాడ సమీపంలో కార్తీక్ ను అదుపులోకి తీసుకుని అతని బైక్ను స్వాధీనం చేసు కున్నారు . ఘటనలో ఉప యోగించిన బెండింగ్ వైర్ తో పాటు సెల్ఫోన్లను కూడా స్వాధీనం చేసుకున్నట్లు సీ.ఐ తెలిపారు.



# భీమిల్లో ప్రజల వద్దకు యంత్రాంగం

**'ఒక నెల - ఒక గ్రామం - 4 విజిట్స్**

**- వినూత్న కార్యక్రమం చేపట్టిన ఎమ్మెల్యే గంటా**

**ఆనందపురం, మే 22, జయ జయహే**

గ్రామాల్లో రెవిన్యూ సహా ఇతర అంశాల పరిష్కారం లక్ష్యంగా "ఒక నెల – ఒక గ్రామం – 4 విజిట్స్ " పేరుతో రాష్ట్ర ప్రభుత్వం వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఆనందపురం మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ సాక్షాత్తు జిల్లా కలెక్టర్ సహా యావత్ యంత్రాంగం నెలలో 4 సార్లు ఒకే గ్రామాన్ని సందర్శిస్తే అనేక సమస్యలకు సమాధానం దొరుకుతుందని పేర్కొన్నారు. ఈ ప్రయత్నంతో వ్యక్తుల మధ్య వివాదాలు.. ప్రభుత్వంతో వివాదాలు.. సర్వే చేయని గ్రామాలు.. వంటి రెవెన్యూ సమస్యలు కొలిక్కి వచ్చి గ్రామాలు వివాదరహితమవుతాయని చెప్పారు. ప్రజల వద్దకు పాలన, జన్మభూమి పథకాల స్ఫూర్తితో "ఒక నెల – ఒక గ్రామం – 4 విజిట్స్ " ను సీఎం చంద్రబాబు నాయుడు రూపొందించారని తెలిపారు. సాధారణంగా గ్రామం నుంచి కలెక్టరేట్ కు వెళ్లి అక్కడ అనేక కార్యక్రమాలతో బిజీగా ఉండే జిల్లా కలెక్టర్ ను కలవడం కష్టసాధ్యమైన విషయమని.. అలాంటి కలెక్టర్ యంత్రాంగంతో కలిసి రెవెన్యూ రికార్డుతో గ్రామానికి రావడమనేది కార్యక్రమంలో గొప్పతనమని వివరించారు. దీన్ని తన నియోజకవర్గంలో గ్రామం నుంచి ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. జిల్లా కలెక్టర్ అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ఒక నెల – ఒక గ్రామం – 4 విజిట్స్ " సేవలు ప్రజలందరూ వినియోగించుకుని విజయవంతం చేయాలని కోరారు. నియోజకవర్గం నుంచి వచ్చిన అనేకమంది ప్రజలు వివిధ సమస్యలకు పరిష్కారం కోరుతూ అర్జీలు సమర్పించారు. ఆర్డీఓ కె. సంగీత్ మాధుర్, పీజీఆరఎస్ ప్రత్యేక అధికారి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.



# ఒడిశా గవర్నర్ హరి బాబుకి ఘన స్వాగతం

**విశాఖపట్నం, మే 22, జయ జయహే :**

ఒఢిశా గవర్నర్ కంభంపాటి హరిబాబుకి శుక్రవారం విశాఖపట్నం విమానాశ్రయంలో ఘనంగా స్వాగతం పలికారు. బిజేపి జిల్లా అధ్యక్షులు పరశురామరాజు ,రాష్ట్ర మీడియా పేనలిస్ట్ కరణంరెడ్డి నరసింగరావు తదితరులు పాల్గొన్నారు. మూడు రోజుల పాటు విశాఖపట్నంలో జరగనున్న పలు కార్యక్రమాల్లో ఆయన పాల్గొని తిరిగి సోమవారం భువనేశ్వర్ వెళ్లనున్నట్లు తెలిపారు. స్వాగతం పలికిన వారిలో జిల్లా ప్రొటోకాల్ ఇంచార్జ శ్రీనివాస్ పాత్రో ,బిజేపి నాయకులు మడక రమేష్ నాయుడు, శివపార్వతి ,ఎస్సి మోర్చా జిల్లా కార్యదర్శి కొల్లి మనోహర్ , కోటేశ్వరరావు, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్,బొత్స జగదీష్ , కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధురవాడ యువతి... హైదరాబాద్‌లో ఆత్మహత్య

**నవవధువు అనుమానాస్పద మృతిపై అనుమానాలు**

**మధురవాడ, మే 22, జయ జయహే :**



విశాఖ మధురవాడ కు చెందిన నవవధువు కణితి సుమిత్ర హైదరాబాద్‌లో అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. స్థానిక వాంబేకాలనీకి చెందిన సుమిత్రకు, కూకట్‌పల్లి లోని ఓ బ్యాంకులో పనిచేస్తున్న స్వయంవరపు మహేశ్‌తో ఈ ఏడాది మార్చిలోనే వివాహమైంది. గురువారం రాత్రి తమ నివాసంలో సుమిత్ర ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుందని భర్త పేర్కొనగా...మహేశ్ కుటుంబ సభ్యులే ఆమెను హత్య చేశారని మృతురాలి బంధువులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఈ సంఘటనపై స్థానికులు పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తున్నారు. కావాలనే వరుని కుటుంబ సభ్యులు నాటాకాలాడుతున్నారని వారందరినీ అరెస్టు చేయాలంటూ ఆందోళన చేపట్టడంతో మధురవాడ పోలీసులు జోక్యం చేసుకున్నారు.



# కార్యకర్త కుటుంబానికి వాసుపల్లి రూ.10 వేలు చేయూత

**భౌతికకాయాన్ని సందర్శించిన మాజీ ఎమ్మెల్యే గణేష్ కుమార్**

**విశాఖపట్నం, మే 22, జయ జయహే :**

దక్షిణ నియోజకవర్గ ప్రజల ఆపద్బాంధవుడు మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మరోసారి తన దాతృత్వం చాటుకున్నారు. సొంత నిధులతో నియోజకవర్గ పేదలకు అందిస్తున్న చేదోడు లో భాగంగా 29వ వార్డుకు చెందిన యాదవ కుటుంబానికి రూ. 10 వేలు ఆర్థిక సహాయం అందజేసారు. జోగా రమణ సతీమణి మృతి చెందడంతో 29వ వార్డు వైసిపి అధ్యక్షుడు పీతల వాసు ద్వారా వాసుపల్లి గణేష్ కుమార్ విషయం తెలుసుకొని ఆయన ఇంటికి శుక్రవారం వెళ్లి భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. యాదవ వర్గంలో పెద్ద కుటుంబం గా నిలిచిన జోగా రమణ సతీమణి మృతి చెందడం ఆ కుటుంబానికి తీవ్ర విషాదం నింపిందన్నారు. అంత్యక్రియలకు గాను పదివేల రూపాయలు అందించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. యాదవ వర్గంలో జోగా రమణ కుటుంబానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు ఉన్నాయని, పెద్ద కుటుంబంలో తనదైన బాధ్యతగా వారి సతీమణి ఎంతో సేవలందించారన్నారు. ఆమె మృతి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆమె ఆత్మకు శాంతి కలగాలని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గం వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్టీఐ జనరల్ సెక్రటరీ ఆరుగుల రాజు, జిల్లా యూత్ జనరల్ సెక్రటరీ తమినేని శ్రీను,జిల్లా యూత్ సెక్రటరీ యలమంచిలి సంతోష్,సౌత్ బీసీ సెల్ ప్రెసిడెంట్ బొండదా వెంకటరమణ,సౌత్ ఆర్టిఐ ప్రెసిడెంట్ కోరాడ సురేష్, వైస్సార్సీపీ నాయకులు బుల్లెట్ రవి, పీతల వినయ్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీలను అవమానిస్తే ఊరుకోం

**- జీవీఎంసీలో ఎస్సీలకు 22 శాతం రోస్టర్ తప్పనిసరి**

**- అధికారులకు ఆదేశించిన ఎస్.సి. కమిషన్ సభ్యులు రావాడ సీతారాం**

**విశాఖపట్నం, మే 22, జయ జయహే**




మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో ఎస్.సి. సామాజిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన 22 శాతం రోస్టర్‌ను పక్కాగా అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్.సి. కమిషన్ సభ్యులు రావాడ సీతారాం అధికారులను ఆదేశించారు. శు క్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఆయన జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి.రమణమూర్తి, ఎస్.ఎస్.వర్మ ఇతర ఉ న్నతాధికారులతో కలసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీలో ఎస్.సి. సామాజిక వర్గానికి అమలవుతున్న రిజర్వేషన్లు, ఉద్యోగుల పదోన్నతులు కాంట్రాక్ట్ పనుల కేటాయింపులపై సమీక్ష నిర్వహించారు. ఎస్.సి. సామాజిక వర్గంలోని పలు సమస్యలతో పాటు ఎస్.సి. ఉద్యోగుల కోసం ప్రత్యేక గది ఏర్పాటు చేయాలని జీవీఎంసీ ఎస్.సి. ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షులు బాబురావు తోపాటు యూనియన్ ప్రతినిధులు వినతి పత్రాన్ని కమిషన్ సభ్యులకు అందించారు. ఈ సమీక్షలో మాట్లాడుతూ ఎస్.సి. సామాజిక వర్గంలో ప్రతి ఇంటికి ఒక వ్యాపారవేత్త ఉండాలన్న కోణంలో వారి కొరకు కూటమి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపడుతుందని పేర్కొన్నారు. బ్యాక్ లాగ్ ఉద్యోగ నియామకాలు, ప్రమోషన్లలో పారదర్శకతతో పాటు ఎస్.సి. వర్గానికి ప్రభుత్వం కల్పించిన హక్కులను తప్పనిసరిగా అమలు చేయాలని సూచించారు. ప్రత్యేకంగా ఇంజినీరింగ్ పనుల కేటాయింపులో ఎస్.సి. వర్గానికి అన్యాయం జరుగుతోందన్న ఫిర్యాదులు రాష్ట్ర ఎస్.సి. కమిషన్ దృష్టికి వచ్చాయని తెలిపారు. కొంతమంది అధికారులు ఎస్.సి. వర్గాన్ని అవమానకరంగా మాట్లాడుతున్నారనే అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తున్నామని హెచ్చరించారు. రూ.9 కోట్ల విలువైన పనుల్లో కేవలం రూ.20 లక్షల పనులు మాత్రమే ఎస్.సి. వర్గానికి కేటాయించడం ఎంతవరకు సమంజసమని అధికారులను ప్రశ్నించారు. ఎస్.సి.లకు రాజ్యాంగం కల్పించిన 22 శాతం ప్రకారం నిధులు, పనులు కేటాయించాలని స్పష్టం చేశారు. అనంతరం రాష్ట్ర ఎస్.సి. కమిషన్ సభ్యులు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ను ఆయన చాంబర్లో మర్యాదపూర్వకంగా కలిసి జీవీఎంసీ లో పారదర్శకంగా ఎస్.సి. సామాజిక వర్గానికి రాజ్యాంగం కల్పించిన 22 శాతం రోస్టర్ పద్ధతిలో ఉద్యోగాలు, ప్రమోషన్లు, కాంట్రాక్టు పనులు, నిధులు కేటాయింపు మొదలైనవి అమలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ పి.వి.వి. సత్యనారాయణరాజు, జాయింట్ డైరెక్టర్ (అమృత్) విజయభారతి, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈఎన్‌వీ నరేష్ కుమార్, పీడీ (యూసీడీ) బీవీ రమణ, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవరెడ్డి, పర్యవేక్షక ఇంజనీర్లు, సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, తదితర అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.



# కొత్త పరిశ్రమలు, ప్రాజెక్టుల ఏర్పాటుకు పూర్తి సహకారం

**డీఐఈపీసీ సమావేశంలో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్**

**అనకాపల్లి, మే 22, జయ జయహే**

పరిశ్రమల నిర్వహణకు, కొత్త ప్రాజెక్టుల ఏర్పాటుకు జిల్లా యంత్రాంగం నుంచి పూర్తి సహకారం ఉంటుందని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ విభాగాల అధికారులతో కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం మధ్యాహ్నం జరిగిన డీఐఈపీసీ (డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ అండ్ ప్రమోషన్ కమిటీ) సమావేశంలో కలెక్టర్ పలు అంశాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. గత కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలపై తీసుకున్న చర్యలు, పారిశ్రామిక అనుమతులు, ఏర్పాటుచేసిన యూనిట్లకు అందించవలసిన ప్రోత్సాహకాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమలు, పారిశ్రామిక యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన ప్రోత్సహకాలు, అనుమతులు త్వరితగతిన మంజూరుచేసి ప్రోత్సహించాలని అధికారులకు తెలిపారు. పారిశ్రామిక అనుమతులు కొరకు సింగిల్ డెస్క్ పాలసీ లో వివిధ శాఖల వద్ద పెండింగులో గల ధరఖాస్తులపై అధికారులకు పలు సూచనలు చేశారు. పరిశ్రమలు స్థాపనకు వచ్చిన ధరఖాస్తులు పరిశీలించి అర్హత, ఆశక్తి గల వారికి వెంటనే అనుమతులు, మౌళిక సదుపాయాలు కల్పించాలని, రుణసదుపాయం పొందేందుకు సహకారం అందించాలని తెలిపారు. అనుమతులు మంజూరు చేసిన యూనిట్ల నిర్మాణ పనులు త్వరగా పూర్తిచేసి, ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కేటాయించిన భూముల్లో నిర్ణీత సమయంలో సదరు నిర్వాహకులు పరిశ్రమలు నెలకొల్పేలా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో అనుమతులు రద్దు చేసి కొత్త వారికి కేటాయించాలని ఆదేశించారు. జిల్లాలో మంజూరై ప్రారంభించిన యూనిట్లకు సబ్సిడీ ప్రోత్సాహకాలు అందించాలన్నారు. ముఖ్యంగా పారిశ్రామిక వాడల్లో అవస్థాపనా సౌకర్యాలు కల్పించటంపై దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి వై సత్యనారాయణ రావు, పరిశ్రమలు జనరల్ మేనేజరు కె.పి.కె. ప్రసాద్, ఎల్.డి.ఎం., కె. సత్యనారాయణ, కమిటీ సభ్యులు, వివిధ విభాగాల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు తో భేటీ అయిన ఏపీ బిజెపి చీఫ్ మాధవ్

**స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చలు**

**విజయవాడ, మే 22, జయ జయహే**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కు సంబంధించి ఇరువురు మధ్య చర్చ జరిగింది.కూటమి స్థానిక సంస్థల ఎన్నికల్లో అవలంబించాల్సిన అంశాలు ప్రస్తావించారు. అదేవిధంగా జూన్ 5 నుంచి 21 వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 12సం పరిపాలన, అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు విషయాన్ని కూటమి ప్రభుత్వం ప్రజల వద్దకు తీసుకుని వెళ్ళాలి అని నిర్ణయించారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా అమ్మ పేరు తో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి కి మాధవ్ తీసుకు వెళ్ళారు. జూన్ 21 అంతర్జాతీయ యోగా దినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించేందుకు చర్చించారు. గత సంవత్సరం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ లో పాల్గొన్న విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీ నివాస్, బిజెపి రాష్ట్ర సంఘటనా ప్రధాన కార్యదర్శి మధుకర్ పాల్గొన్నారు

# జీవవైవిధ్య పరిరక్షణ వ్యక్తిగత అవార్డుల్లో జెవి రత్నంకు అవకాశం






## గ్రీన్ క్లైమేట్ టీం కార్యక్రమాలు గుర్తించిన బయోడైవర్సిటి బోర్డు

### 36 సంవత్సరాల జెవి రత్నం కృషి కి గుర్తింపు

**గుంటూరు (జయ జయహే)**

జీవవైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ జీవవైవిధ్య మండలి చైర్మన్ నీలాయపాలెం విజయకుమార్ కోరారు. శుక్రవారం గుంటూరు జిల్లాలోని నాగార్జున విశ్వవిద్యాలయం లో అంతర్జాతీయ జీవవైవిధ్య దినోత్సవం సందర్భంగా అవార్డులు అందజేశారు. ప్రధానంగా వ్యక్తిగత విభాగంలో గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం, అలాగే తిరుపతి నుంచి బండారు బాలసుబ్రహ్మణ్యం, భూషణం మాస్టారు తదితరులకు అందజేశారు. ప్రధానంగా గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ విషయానికి వస్తె గడిచిన 36 సంవత్సరాల లో 5.9 కోట్ల సీడ్ బాల్స్ తయారు చేయడం. 8.9 లక్షల మట్టి పాత్రలు పశుపక్ష్యాదులకు నీరు ఏర్పాటు చేయడం, 2. 8 లక్షల పిచ్చుకల గూళ్ళు ఏర్పాటు , ఏటా పది వేల నుండి నుండి 50 వేల ధాన్యం కంకులతో కుచ్చులు తోరణాలు తయారీ, పంపిణీ చేయడం, ప్రతి సంవత్సరం యుఎన్ పర్యావరణ దినోత్సవాల కాలమానిని ముద్రించి విద్యా సంస్థలకు అందజేస్తోంది. అలాగే జిల్లా కలెక్టరేట్, జివిఎంసి, ఎపి పిసిబి, అటవీశాఖ, ఇందిరాగాంధీ జంతు ప్రదర్శన శాల, విభిన్న స్వచ్చంద సంస్థ లు, దాతృత్వం కలిగిన వారి సహాయంతో ఈ సంస్థ తమ విభిన్న కార్యకలాపాలను నిర్వహిస్తోంది. ప్రతి ఏటా నాటుతున్న మొక్కలు, పెంచుతున్న కూరగాయలు మొక్కలు, విత్తనాలు పంపిణీ, మన ఇంట కూరగాయల పంటలు, వంటింటి వ్యర్థాలతో ఎరువు తయారీ, ప్రకృతి ఆధారంగా పంటలు పండించడం వీటిని దృష్టిలోకి తీసుకుని జీవవైవిధ్య మండలి ఈ అవార్డు అందజేసింది. ఈ అవార్డుల కార్యక్రమంలో మెంబర్ సెక్రటరీ రామకృష్ణ, ఎపి అటవీ శాఖ అభివృద్ధి మండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నందినీ సలారియా, మెడిసినల్ ప్లాంట్స్ బోర్డ్ సిఇఒ చంద్ర శేఖర్, నాగార్జున విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ సింహాచలం, బోటనీ ప్రొఫెసర్ బ్రహ్మాజీ , వరల్డ్ వైల్డ్ లైఫ్ ఫండ్ జాతీయ ప్రతినిధి ఫరీదా తదితరులు పాల్గొని మాట్లాడారు.



# పేద కుటుంబాలలో వెలుగులు నింపిన పౌర సంస్థలు

**గుంటూరు (జయ జయహే)**

గుంటూరు సమీపంలో జిందాల్ ఫ్యాక్టరీ వద్ద గత రెండు దశాబ్దాలుగా దాదాపు 70 కుటుంబాలు విద్యుత్ లేకుండా గుడారాలలో నివసిస్తున్న వారందరిలో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో విద్యుత్ లేని సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో గుంటూరు నగరంలోని పలు పౌర సంస్థలు సోలార్ లైట్లతో కూడిన స్తంభాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రముఖ వ్యాపారవేత్త, సేవా తత్పరులు త్రిపుర మల్లు అరుణ్ కుమార్ తెలిపారు. ఈనెల 21వ తేదీన రాత్రి గుంటూరు వద్ద గల పొత్తూరు సమీపంలో డంపింగ్ యార్డ్ వద్ద చీకటిలో గత రెండు దశాబ్దాలుగా మగ్గుతున్న 70 కుటుంబాలకు వెలుగులు అందించాలనే లక్ష్యంతో పది సోలార్ లైట్లు లక్ష 15 వేల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని త్రిపుర మల్లు అరుణ్ కుమార్ ప్రారంభించి ప్రసంగించారు. డంపింగ్ యార్డులోని ఉపయోగపడే చెత్తను సేకరించి కేవలం రోజుకు 200 రూపాయల నుండి 300 రూపాయలు సంపాదిస్తూ కటిక దరిద్రంలో బిడ్డలను పోషించడం బాధాకరమన్నారు. అత్యధిక కుటుంబాలు నిరాక్షరాస్యులుగానే కొనసాగుతూ తమ బిడ్డలను కూడా బడికి పంపకుండా పనికి పంపడం విచారకరమన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ డంపింగ్ యార్డు వద్ద తీవ్రమైన కాలుష్యం ఉన్న పరిస్థితుల్లో కుటుంబాలు జీవించడం మంచిది కాదని త్వరలో అధికారులతో సంప్రదించి ప్రతి కుటుంబానికి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులు ఇప్పించి సంక్షేమ పథకాలు అమలు అయ్యేటట్లు కృషి చేస్తామన్నారు. సేవా తత్పరులు త్రిపురమలు అరుణకుమార్ లక్ష 15 వేల రూపాయల విరాళంతో సోలార్ లైట్లు అమర్చటం అభినందనీయమన్నారు నేస్తం వ్యవస్థాపకులు జలీల్ అహ్మద్ ప్రసంగిస్తూ పేదరికంలో కొనసాగుతున్న 70 కుటుంబాలకు దుస్తువులు, వంట సామాగ్రి అందిస్తామని, ప్రతి కుటుంబాన్ని సర్వే చేసి వారి అవసరాలను గుర్తించి వారిని అభివృద్ధి వైపు తీసుకురావటాన్ని ప్రయత్నిస్తామన్నారు. అభినందన ఫౌండేషన్ వ్యవస్థాపకులు నిర్మల్ కుమార్ ప్రసంగిస్తూ ఇచ్చట గల 70 కుటుంబాలలోని పిల్లల చదువు బాధ్యత స్వీకరిస్తామని మా హాస్టల్ లో ఉంచుకుని ఉచితంగా భోజన, వసతితో పాటు విద్య సౌకర్యాలను కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మానవత చైర్మన్ పావులూరి రమేష్, కార్యదర్శి కె. సతీష్, కోశాధికారి టి.వి. సాయిరాం, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్ విశ్రాంత జనరల్ మేనేజర్ పి. వీరారెడ్డి, స్టూడెంట్స్ యూనియన్ ఫర్ నేషన్ ప్రతినిధులు ఆశిష్, కీర్తి రాజులు, కోవిడ్ ఫైటర్స్ వ్యవస్థాపకులు అల్లాబక్షు, సామాజిక సేవకులు జి. పద్మా రాణి, ప్రముఖ దంత వైద్యులు డా॥ చల్లా చైతన్య, పోతురాజు లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొని ప్రసంగించారు.




# వడదెబ్బ బాధితులకు ప్రత్యేక ఏసీ పడకలు

## నాలుగుప్రభుత్వ ఆసుపత్రుల్లో అమలు

**విశాఖపట్నం, మే 22, జయ జయహే :**

ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బకు గురయ్యే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఆస్పత్రుల సమన్వయ అధికారి డా.నరేంద్ర సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వడదెబ్బ లక్షణాలతో ఆసుపత్రులకు వచ్చే రోగుల చికిత్స కోసం ప్రత్యేకంగా ఏసీ పడకలను ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన మందులు, ఐవీ ఫ్లూయిడ్స్, ఆక్సిజన్ సదుపాయాలను సిద్ధంగా ఉంచామని తెలిపారు.. రోగులు వేడి తీవ్రత నుంచి త్వరగా కోలుకునేలా శీతల వాతావరణంలో చికిత్స అందించే విధంగా అగనంపూడి లో ఆసుపత్రిలో నాలుగు పడకల ఏసీ గదిని, గోపాలపట్నం భీమిలి, పెందుర్తి ఆసుపత్రులలో రెండు పడకలతో కూడిన ఏసి గదులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వడ దెబ్బ తగిలి వచ్చే రోగులకు తక్షణ చికిత్స అందించడం కోసం వైద్య సిబ్బందికి ప్రత్యేక సూచనలు జారీ చేశామని తెలిపారు. ఆసుపత్రి ఆవరణలో ఓ ఆర్ ఎస్ కార్నర్, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వడదెబ్బ తగిలినట్లు ఎలాంటి లక్షణాలు కనిపించినా ఆలస్యం చేయకుండా వైద్యం సంప్రదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రోగుల కోసం సేవ భావం కలిగిన స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ పంపిణీ కార్యక్రమం, ఆసుపత్రులకు ఎయిర్ కండిషనర్లు ,కూలర్లు, మినీ హాట్ అండ్ కోల్డ్ వాటర్ డిస్పెన్సర్లు డొనేట్ చేయాలని డిసిహెచఎస్ కోరారు.





# ఏపీఈపీడీసీఎల్‌కు గ్లోబల్ హెచ్ఆర్ ఎక్సలెన్స్ అవార్డు

## ప్రతిష్టాత్మక జాతీయ అవార్డు అందుకున్న అధికారులు

**విశాఖపట్నం, మే 22, జయ జయ హే**

ఉద్యోగుల శిక్షణ, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాల అమలులో విశేష కృషి చేస్తున్న ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్)కు ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి అవార్డు లభించింది. న్యూఢిల్లీలోని ఐటీసీ మౌర్య హోటల్‌లో శుక్రవారం నిర్వహించిన "ది గీఫ్ గ్లోబల్ హెచ్ఆర్ ఎక్సలెన్స్ అవార్డ్స్--2026" కార్యక్రమంలో విద్యుత్ పంపిణీ విభాగంలో "గ్లోబల్ బెస్ట్ లెర్నింగ్ అండ్ డెవలప్‌మెంట్ స్ట్రాటజీ ఆఫ్ ది ఇయర్--2026" విభాగంలో ఏపీఈపీడీసీఎల్ ఈ ప్రతిష్టాత్మక అవార్డును సాధించినట్లు సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ తెలిపారు. ఈ అవార్డును సంస్థ తరఫున ప్రాజెక్ట్స్, ఐటీ అండ్ హెచ్ఆర్డీ డైరెక్టర్ టి. వనజ, సీజీఎం (హెచ్ఆర్డీ) డి. సుమన్ కళ్యాణి అందుకున్నారు. ఈ అవార్డును నీతి ఆయోగ్ శాశ్వత సభ్యులు డాక్టర్ విజయ్ కుమార్ సరస్వత్ చేతుల మీదుగా స్వీకరించారు. ఈ సందర్భంగా ఏపీఈపీడీసీఎల్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇమ్మడి పృథ్వీతేజ్ మాట్లాడుతూ, ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధి, శిక్షణా కార్యక్రమాల అమలుకు సంస్థ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రతి ఉద్యోగికి సంవత్సరంలో కనీసం మూడు రోజుల పాటు శిక్షణ అందించే విధంగా చర్యలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యోగులకు నిరంతర శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సేవల నాణ్యతను మరింత మెరుగుపరుస్తూ వినియోగదారులకు నాణ్యమైన, విశిష్ట సేవలు అందించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఉద్యోగుల నైపుణ్యాభివృద్ధికి మరింత ప్రాధాన్యత ఇస్తూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సేవలు అందించేందుకు సంస్థ కృషిని కొనసాగిస్తోందని తెలిపారు.





# సీఎం చంద్రబాబు దృష్టికి అనకాపల్లి జిల్లా సమస్యలు

## తీసుకెళ్లిన అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్

## సానుకూలంగా స్పందించిన సీఎం

**విశాఖపట్నం, మే 22, జయ జయహే**

అనకాపల్లి జిల్లాలో ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పలు సమస్యలను రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సీఎం రమేష్ శుక్రవారం అమరావతి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లారు.ముఖ్యంగా నీటిపారుదల, తాగునీరు, రహదారులు, మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలపై ముఖ్య మంత్రితో తో సుదీర్ఘంగా చర్చించారు.జిల్లాలో ప్రస్తుతం కొనసాగుతున్న అభివృద్ధి పనుల మరియు పారిశ్రామిక పురోగతిని వివరించి స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను సీఎం దృష్టికి తీసుకెళ్లారు.ఎప్పటినుంచో పరిష్కారం కోసం ఎదురుచూస్తున్న పలు సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించి సంబంధిత అధికారులు తో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.



# ట్రాక్టర్ ప్రమాదం కేసు కొట్టివేత

## భద్రాచలం అదనపు జ్యూడిషియల్ ప్రథమ శ్రేణి కోర్టు కీలక తీర్పు

**బిభద్రాచలం, 22 మే (జయ జయహే )**


దుమ్ముగూడెం మండలం కొత్త మారేడుబాక గ్రామంలో 2015లో జరిగిన ట్రాక్టర్ ప్రమాదానికి సంబంధించిన కేసును భద్రాచలం అదనపు జ్యూడిషియల్ ప్రథమశ్రేణి కోర్టు న్యాయమూర్తి ఎ. దుర్గాభవాని కొట్టివేసారు.

**కేసు నేపథ్యం:**

2015లో జరిగిన ఈ ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందాడు. ట్రాక్టర్ డ్రైవర్ కనుకు చిట్టిబాబు నిర్లక్ష్యంగా వాహనం నడిపి విద్యార్థి మరణానికి కారణమయ్యాడంటూ దుమ్ముగూడెం పోలీసులు 304–ఏ సెక్షన్ కింద కేసు నమోదు చేశారు.

**కోర్టు తీర్పు:**

దాదాపు 12 ఏళ్లపాటు సాగిన సుదీర్ఘ విచారణ అనంతరం, కేసు పూర్వాపరాలు, సాక్ష్యాధారాలను క్షుణ్ణంగా పరిశీలించిన న్యాయమూర్తి ఎ. దుర్గాభవాని, నిందితుడు చిట్టిబాబుపై ఆరోపణలు రుజువు కాలేదని పేర్కొంటూ కేసును కొట్టివేస్తున్నట్లు తీర్పు వెలువరించారు. నిందితుని తరఫున ప్రముఖ న్యాయవాది పామరాజు తిరుమలరావు వాదించారు. ఈ తీర్పుతో దశాబ్దం పైన కొనసాగిన న్యాయపోరాటానికి తెరపడింది.



# మత సంస్థలు ఆర్టీఐ పరిధిలోకే...!

## సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, మే 22, జయ జయహే :**

ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు చట్టం ప్రధాన కమిషనర్ వజ్జా శ్రీనివాసరావు కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ నియంత్రణ, పర్యవేక్షణలో పనిచేసే దేవాలయాలు, వక్ఫ్ సంస్థలు, మసీదులు, చర్చిలు ఆర్టీఐ చట్టం పరిధిలోకి వస్తాయని స్పష్టం చేశారు. ప్రజల విరాళాలు, హుండీ ఆదాయం, ఆస్తుల నిర్వహణపై సమాచారం కోరే హక్కు ప్రజలకు ఉందన్నారు. అయితే వ్యక్తిగత మత విశ్వాసాలు ఆర్టీఐ పరిధిలోకి రావని తెలిపారు. విశాఖ శ్రీ కనకమహాలక్ష్మి ఆలయం కోరిన సమాచారాన్ని 15 రోజుల్లో ఇవ్వాలని ఆదేశించారు.



## హార్ట్ ప్రాబ్లమ్స్ రాకుండా ఉండాలంటే...

### వీటికి దూరంగా ఉండండి

**గుండె ఆరోగ్యంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కొన్ని ఫుడ్స్ తీసుకోవాలి. మరికొన్ని ఫుడ్స్‌ని అసలే తీసుకోవద్దు. దీని వల్ల చెడు కొలెస్ట్రాల్ పెరిగి గుండె సమస్యలకి కారణమవుతుంది. అందుకోసమే కొన్ని ఫుడ్స్ తీసుకోవడాన్ని తగ్గించాలి. అలాంటి ఫుడ్స్ ఏంటో తెలుసుకోండి.**

**శాచ్యురేటెడ్ ఫ్యాట్స్..**
ఈ ఫ్యాట్స్‌నే చెడు కొలెస్ట్రాల్ అంటారు. దీనిని తీసుకోవడం వల్ల మీ బాడీలో చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంది. పేస్ట్రీలు, బిస్కెట్స్ వంటి ప్రాసెస్డ్ ఫుడ్స్ తీసుకోవద్దు. మీట్‌ని తీసుకోవడాన్ని తగ్గించాలి. వీటితో పాటు ఫ్రైడ్ ఫుడ్స్, చిప్స్, బేక్డ్ ఫుడ్స్, మైదాతో తయారైన ఫుడ్స్ తీసుకోవద్దు.

**గుండెపోటు ముందు కనిపించే లక్షణాలు..**

**షుగర్ ఫుడ్స్..**
షుగర్ ఎక్కువగా తీసుకోవడం వల్ల రక్తంలో గ్లూకోజ్ లెవల్స్ పెరుగుతాయి. బరువు పెరుగుతారు. దీని వల్ల ఆటోమేటిగ్గా గుండెపై ఎఫెక్ట్ పెడుతుంది. కాబట్టి, వీటిని తీసుకోవద్దు.

**సోడియం..**
మనం తీసుకునే ఫుడ్స్‌లో సోడియం ఎక్కువగా ఉంటే గుండె సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి, ఏవైనా ఫుడ్స్ తీసుకున్నప్పుడు సోడియం కంటెంట్ తక్కువగా ఉండేలా చూసుకోండి.

**కూల్‌డ్రింక్స్..**
కూల్ డ్రింక్స్‌లో కూడా షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. దీని వల్ల బరువు పెరుగుతారు. గుండెకి కూడా మంచిది కాదు. కాబట్టి, కూల్ డ్రింక్స్‌ని తీసుకోవద్దు. ఇవే కాదు.. పండ్లతో తయారైన జ్యూస్ కూడా తాగొద్దు. ఇందులో ఎక్కువగా షుగర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ప్యాకేజ్డ్ డ్రింక్స్ తాగొద్దు. వీటి వల్ల కూడా షుగర్ తీసుకున్నట్లే అవుతుంది.

**ఆల్కహాల్..**
ఆల్కహాల్ తీసుకోవడం వల్ల కూడా గుండె సమస్యలు వచ్చే రిస్క్ పెరుగుతుంది. కాబట్టి, ఆల్కహాల్ తీసుకోవడాన్ని తగ్గించాలి.

**కెఫిన్ డ్రింక్స్..**
కెఫిన్ ఎక్కువగా ఉండే డ్రింక్స్ కూడా గుండెకి అంత మంచివి కావు. వీటిని తీసుకోవడం వల్ల గుండెపై ఎఫెక్ట్ పడుతుంది. కాఫీ వంటివి తీసుకున్నా మోతాదులోనే తీసుకోవాలి.

# ఇల్లు ఊడ్చి, చక్కగా తుడిచే రోబో క్లీనర్

## మీరు చెప్పినట్టు వింటుంది




**ప్రతిరోజు ఇల్లు ఊడిచి, తడిగుడ్డ వేసి అలసిపోతున్నారా. అయితే మీరు వీటి గురించి తెలుసుకుని తీరాల్సిందే. ఇవి మీకు శ్రమ లేకుండా ఇంటిని సూపర్ ఫాస్ట్‌గా శుభ్రం చేసేస్తాయి. అంతేకాదు ఇంటిలోని ప్రతి మూలను మెరిపిస్తుంది. ఇంతకీ అవి ఏంటో ఈ స్టోరీలో చూద్దాం..**

మహిళలకు వంట పని తర్వాత ఇబ్బంది కలిగే పని అంటే ఇళ్లు క్లీనింగ్. ఎందుకంటే ఇల్లు ఊడ్చి తడిగుడ్డ పెట్టాలంటే చాలా కష్టంతో కూడుకున్న పని. సోఫా కింద, మంచం కింద, బీరువాల కింద వంగి ఊడవాలన్నా, తడిగుడ్డ పెట్టాలన్నా చాలా కష్టం. ఇక ప్రస్తుతం ఉన్న బిజీ లైఫ్‌లో ఒక పక్క ఉద్యోగాలు చేసుకుంటూ.. మరో పక్క పిల్లల్ని చూసుకోవడం, ఇంటి పనులు చేయడం అంటే పని భారం మామూలుగా ఉండదు. పని చేసే ఓపిక ఉన్నా సమయం ఉండదు. ఒక్కోసారి సమయం ఉన్నా.. పనులు చేసేందుకు ఓపిక ఉండదు. అయితే వీటన్నింటికి చెక్ పెట్టేందుకు మీకోసం ఒక అద్భుతమైన ప్రొడక్ట్ వచ్చేసింది. అదే "రోబో వ్యాక్యూమ్ క్లీనర్". మీరు రిమోట్‌తో ఆపరేట్ చేస్తే చాలు.. దాని పని అది చేసుకుంటుంది. అసలు ఇది ఎలా పనిచేస్తుంది?

బట్టలు ఉతకడానికి వాషింగ్ మెషీన్లు, గిన్నెలు శుభ్రం చేయడానికి డిష్ వాషర్లు, ఇంటిని శుభ్రం చేయడానికి వ్యాక్యూమ్ క్లీనర్లు అందుబాటులో ఉన్నాయి. అయితే ఆల్ రెడీ వాక్యూమ్ క్లీనర్లు ఉన్నాయి కాదా.. మళ్లీ ఈ రోబో క్లీనర్లు ఎందుకూ అనే డౌట్ మీకు రావచ్చు. అయితే వ్యాక్యూమ్ క్లీనర్లను మనం ఆపరేట్ చేయాల్సి ఉంటుంది. అలాగే ఇంట్లోని దుమ్ము, చెత్తను తొలగించడానికి మాత్రమే అవి ఉపయోగపడతాయి. ఆ తర్వాత ఇళ్లు తుడవాలంటే మాప్‌లు ఉపయోగించాల్సిందే. అదే ఈ రోబో వాక్యూమ్ క్లీనర్ ఆటోమేటిక్‌గా పనిచేస్తుంది. ఇది కూడా ఇంట్లోని దుమ్ము, చెత్తను తొలగించడానికి ఉపయోగపడుతుంది. అంతేకాకుండా వీటిలోని పలు మోడల్స్ ఇల్లు ఊడ్చేసి తడిగుడ్డ కూడా పెట్టేస్తాయి.

**ప్రయోజనాలు చూస్తే:**

ఆటోమెటిక్‌గా శుభ్రం చేయడం: సాధారణంగా వ్యాక్యూమ్ క్లీనర్ల వెంట మనం ఉండాల్సిందే. కానీ వీటికి మనం వెంట ఉండనవసరం లేదు. జస్ట్ ఆన్ చేస్తే చాలు ఇవి స్వయంగా ఇంటిని శుభ్రం చేస్తాయి.

అన్ని రకాల నేలలపై పని చేస్తాయి: కార్పెట్లు, టైల్స్, లామినేట్ ఫ్లోరింగ్ వంటి అన్ని రకాల నేలలపై ఇవి సమర్థవంతంగా పని చేస్తాయి.

చెత్తను సేకరించడం: చిన్న చిన్న ముక్కలు, జుట్టు, బిస్కెట్ ముక్కలు ఇలా ఒక్కటేమటి అన్ని రకాల చెత్తను సులభంగా సేకరించి అందులోనే స్టోర్ చేసుకుంటాయి. తర్వాత దాని నుంచి చెత్తను తీసివేస్తే సరి.

షెడ్యూల్ చేయడం: మనం నచ్చిన సమయంలో ఆటోమేటిక్‌గా శుభ్రం చేయడానికి షెడ్యూల్ చేయవచ్చు.

అధునాతన ఫీచర్లు: కొన్ని రోబో వాక్యూమ్ క్లీనర్‌లలో మ్యాపింగ్, వాయిస్ కమాండ్‌లు, అప్లికేషన్ కంట్రోల్ వంటి అధునాతన ఫీచర్లు ఉంటాయి.

శత్రువులను ఖతం చేసే AI రోబో'- ఎనిమీ ఎక్కడ ఉన్నా గురితప్పదు! యుద్ధభూమిలో 360 డిగ్రీల కవరేజ్!

**ఎలా ఆపరేట్ చేయాలి:**

ముందుగా ఛార్జింగ్ పెట్టాలి. ఆ తర్వాత బటన్ ప్రెస్ చేస్తే ఆన్ అవుతుంది. లేదా రిమోట్ ద్వారా కూడా ఆపరేట్ చేయవచ్చు.

కొన్ని క్లీనర్లకు మొబైల్ యాప్ ద్వారా ఆదేశాలు ఇవ్వొచ్చు.. మరికొన్ని వాయిస్ కమాండ్ ద్వారా ఆపరేట్ చేయొచ్చు.

ఫోన్లో యాప్ ద్వారా టైమ్ సెట్ చేస్తే చాలు.. ప్రతిరోజూ ఆ టైమ్ ప్రకారం వాటంతటవే పని చేస్తాయి.

మనం ఇంట్లోలేకున్నా వాటిని ఆపరేట్ చేయొచ్చు.

అలాగే వాటిని ఉపయోగించేటప్పుడు క్లీనింగ్ మోడ్‌లను ఎంచుకోవచ్చు. అంటే..

ఆటో మోడ్: క్లీనర్ స్వయంగా ఇంటిని స్కాన్ చేసి క్లీన్ చేస్తుంది.

స్పాట్ క్లీనింగ్: ఒక నిర్దిష్ట ప్రాంతాన్ని క్లీన్ చేయడానికి ఈ మోడ్ ఆన్ చేయాలి.

ఎడ్జ్ క్లీనింగ్: గోడల వెంబడి క్లీన్ చేయడానికి.

షెడ్యూల్ క్లీనింగ్: ముందే నిర్ణయించిన సమయం ప్రకారం క్లీనర్ స్వయంగా ఆన్ అవుతుంది. పని చేస్తూ వెళు ్తంది.

మీకు కావాల్సిన క్లీనింగ్ మోడ్‌ను ఎంచుకున్న తర్వాత.. స్టార్ట్ బటన్ లేదా యాప్/రిమోట్ ద్వారా ఆన్ చేస్తే క్లీనర్ తన పనిని ప్రారంభిస్తుంది.

క్లీనింగ్ పూర్తయిన తర్వాత.. అది ఆటోమెటిక్‌గా ఛార్జింగ్ డాక్‌కు తిరిగి వెళుతుంది. ఆ తర్వాత పవర్ ఆఫ్ చేస్తే సరి. కొన్ని క్లీనర్స్ ఆటోమెటిక్‌గా అవే ఆఫ్ అయిపోతాయి.

ఎక్కడ లభిస్తాయి?: ప్రస్తుతం ఈ రోబో వ్యాక్యూమ్ క్లీనర్లు ప్రముఖ ఈ-కామర్స్ సంస్థలలో అందుబాటులో ఉన్నాయి. ఫీచర్స్‌ను బట్టి ధరలు ఉంటాయి. అలాగే ప్రముఖ కంపెనీలు వీటిపై ఆఫర్స్ కూడా ప్రకటిస్తున్నాయి. యంత్రాల్లా ఉండే వీటిల్లో ఇంటి అవసరాల్ని బట్టి మనకు కావలసినదాన్ని ఎంచుకోవచ్చు, పనుల భారాన్ని తగ్గించుకోవచ్చు.

# ఈ రూల్స్ ఫాలో అయితే ఎవరైనా సక్సెస్ అవుతారు



**ప్రతి ఒక్కరి జీవితంలో రోజుకి 24 గంటలే ఉంటాయి. ప్రతి ఒక్కరికీ ఉండేవి అదే రాత్రి, అదే పగలు. కానీ, కొంతమంది జీవితంలో సక్సెస్ అయితే, మరికొంతమంది మాత్రం లైఫ్‌ని భారంగా భరిస్తుంటారు. దీనికి కారణాలు.. లైఫ్‌ని మార్చేందుకు కొంతమంది కొన్ని రూల్స్ ఫాలో అయితే, మరికొంత మంది వారికి నచ్చింది చేసుకుంటూ పోతారు. అసలు జీవితంలో సక్సెస్ కావాలంటే ఏం చేయాలో తెలుసుకోండి.**

**నేర్చుకోవడం..**
ఏదైనా విషయాన్ని నేర్చుకోవడాన్ని ఆపొద్దు. ప్రతిరోజూ ప్రపంచంలో కొత్త అప్‌డేట్స్ వస్తూనే ఉంటాయి. అభివృద్ధి చెందుతూనే ఉంటుంది. కాబట్టి, ఎప్పటికప్పుడు కొత్త విషయాలు, ట్రెండ్స్ నేర్చుకోవడం, తెలుసుకోవడం ముఖ్యం.

**నమ్మడం..**
మిమ్మల్ని, మీ సామర్థ్యాలని నమ్మాలి. మీపై మీకే నమ్మకం లేకపోతే మరెవరూ నమ్ముతారు. మీ గోల్స్ సాధించే వరకూ మీ సామర్థ్యాన్ని నమ్మి పనులు చేయండి.

**పోల్చుకోవడం..**
ప్రతి ఒక్కరి జీవితాలు వేర్వేరుగా ఉంటాయి. అందుకని, మనం ఇతరులతో పోల్చుకుని మన జీవితతాన్ని తక్కువ చేయొద్దు. మనకున్న టాలెంట్‌ని గుర్తించి వాటిని ఇంకా మెరుగ్గా చేసుకుని సక్సెస్ అయ్యేందుకు ఏం చేయాలో వాటిపై దృష్టిపెట్టాలి.

**కలల సాకారం కోసం..**
ప్రతి ఒక్కరి జీవితంలో చాలా కలలు ఉంటాయి. వాటిని సాకారం చేసుకోవాలంటే ముందుగా కనే కలలు ఎంత అసాధ్యమని అనిపించినా వాటిని వదులుకోవద్దు. కష్టపడి ఇష్టపడి వాటిని అచీవ్ చేసేందుకు కష్టపడుతూనే ఉండాలి. అల వదలకుండా ప్రయత్నిస్తే ఎప్పటికైనా ఆ కల సాకారమవుతుంది.

**క్రియేట్ చేయడం..**
మీరు ఏదైనా కొత్తవి క్రియేట్ చేయండి. అందరి దారిలో మీరు వెళ్ళకుండా మీకంటూ గుర్తింపు ఉండేలా ఏదైనా విషయాన్ని క్రియేట్ చేస్తే అదే మీ సక్సెస్‌కి కారణమవ్వొచ్చు.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com